VISALAANDHRA Phone 6376

ఉదయం

Regd No. H. 203

విశాలాంధ్ర

702450

సంపుటి 16, సంచిక 245] విజయవాడ 28—11—1966 సోమవారం [6 పేజీలు 10 పై.

విశాలాంధ్ర
చందా వివరాలు

	ఏజెంటుద్వారా	పోస్టుద్వారా
సంవత్సరం	రు. 38 00	రు. 45 00
ఆరు మాసాలు	19 00	22 50
మూడు మాసాలు	9 75	11 25
ఒక మాసం	3 25	3 75

1970 నాటికి సౌరమండలం ఆవల అంతరిక్ష యానం

పాసిడోనా (అమెరికా), నవంబర్ 27

మానవులు భూమిపై నుండి ప్రయోగించే ప్రయోజనకరమైన అంతరిక్ష నౌకలు, 1970 నాటికల్లా సౌర కుటుంబం పరిధిని దాటి ఆవల వున్న విశ్వాంతరాళంలోకి ప్రవేశించగలవని అమెరికన్ శాస్త్రవేత్తలు ఊహిస్తున్నారు.

బీహారులో కరువునివారణ పనులు అమెరికాసంస్థకు అప్పగింత

రాబోయే ఎన్నికల్లో అమెరికా జోక్యానికిది దారితీయగలదని కమ్యూనిస్టుపార్టీ హెచ్చరిక

ఆహార విషమ పరిస్థితికి ప్రభుత్వ దివాళాకోరు విధానాలే కారణమని జాతీయ సమితి విమర్శ

న్యూఢిల్లీ, నవంబరు 26

బీహారు కరువు నివారణ కార్యక్రమాలలో కొన్నింటికి అమెరికా గూఢచారిశాఖ అధీనంలో ఉన్న 'కేర్' సంస్థకు అప్పగించడం జరుగుతున్నదనీ, రాబోయే ఎన్నికలలో అమెరికా జోక్యానికి ఇది అవకాశం కల్పిస్తున్నదనీ భారత కమ్యూనిస్టుపార్టీ జాతీయసమితి నేడు హెచ్చరించింది.

ఇక్కడ జరుగుతున్న జాతీయ సమితి సమావేశం నేడు ఆహార సమస్యపై ఒక తీర్మానం ఆమోదిస్తూ డిసెంబరు 15 వ తేదీన బీహారు, ఉత్తర ప్రదేశ్, మధ్యప్రదేశ్‌లలో కరువు నివారణ దినం జరిపి, నిధులు వసూలు చేయాలని ఆయా రాష్ట్ర పార్టీ సమితులను ఆదేశించింది.

నేటి ఆహార విషమ పరిస్థితికి ప్రభుత్వ దివాళా కోరు విధానాలే కారణమని జాతీయ సమితి తన తీర్మానంలో విమర్శించింది.

బీహార్, తూర్పు ఉత్తరప్రదేశ్, మధ్య ప్రదేశ్ రాష్ట్రాలలోని, కరువు పరిస్థితిపై భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయసమితి ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

ఈ మూడు రాష్ట్రాలలో కరువుమయమైన ప్రాంతాలను కరువు ప్రాంతాలుగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ, బహిరంగసభలు జరుపుతూ, డిశంబర్ 15న కరువు నివారణ దినం జరుపవలసిందిగా, పైమూడు రాష్ట్ర శాఖలకు ఆదేశాలిచ్చింది. ఈ మూడు రాష్ట్రాలలో కరువు వాతపడిన ప్రజల సహాయార్థం నిధులు వసూలు చేయవలసింగా విజ్ఞప్తి చేసింది. దీనికి సంబంధించిన వివరములతో కూడిన కార్యక్రమాన్ని ప్రభుత్వం ఆమోదించవలసిన యీ తీర్మానంలో సూచించింది.

దేశంలోని ఆహార పరిస్థితికి, ప్రభుత్వాన్ని విమర్శిస్తూ, కరువు పరిస్థితికి సంబంధించిన ప్రణాళికల దివాళాకోరుతనం, పూర్తిగా వికలమైన వ్యవసాయ సంస్కరణలను, బూటకంగా వున్న ఆహారధరల విధానాలే కారణమనీ దీనిని కప్పిపుచ్చుకోవడానికి, ప్రభుత్వం ప్రయత్నించుతున్నదని, జాతీయ సమితి తన తీర్మానంలో తెలిపింది.

కరువు సహాయక కార్యక్రమాలలో, కొన్ని రంగాలను, అమెరికా గూఢచారి శాఖ యాజమాన్యాన నడుస్తున్న 'కేర్' అనే అమెరికా సంస్థకు ప్రభుత్వం దారాదత్తం చేస్తున్నది. ఇది ఎన్నికలలో అమెరికా జోక్యం కల్పించుకోవడానికే దారితీయగలదని యీ తీర్మానంలో స్పష్టీకరించారు.

ఎన్నికల గురించి చర్చలు

వివిధ రాష్ట్రాలలోని ఎన్నికల పరిస్థితిపై జాతీయసమితిలో సభ్యులు తమ నివేదికలు సమర్పించారు. యీరోజు గూడా కొనసాగింది. ఆయా రాష్ట్రాలలో మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ ఆవలంబిస్తున్న వైఖరి పరితంగా ఐక్య సంఘటన యేర్పాటు ధ్యేయానికి అటంకాలు కలుగుతున్న విషయాలను సభ్యులు వివరిం[illegible]

[illegible] అనేక రాష్ట్రాలు విశాల పరితంగా, ప్రజలలో కాంగ్రెసువల్ల తీవ్రమైన అసంతృప్తి పెల్లుబికి కార్యక్షేత్రానికి చేరుకొన్నదనీ, అభివృద్ధి నిరోధకులను వ్యతిరేకంగా, ప్రజాతంత్ర శక్తులను ఐక్యపరచడానికి, సర్వ ప్రయత్నాలు చేయాలనీ, సభ్యులు సూచించారు. ఈ రోజు చర్చలలో పాల్గొన్నవారిలో హెచ్. కె. వ్యాస్, పి. టి. పున్నూస్, ఇంద్రదీప్ సిన్హా, శ్రీ సరేశాయి, అవతార్ సింగ్ మజ్లోత్రా, మహబ్‌రాలు పున్నారు.

మద్రాసుకు తిరిగి తుఫాను ప్రమాదం

ఆంధ్రలో కోస్తా జిల్లాలకు సైతం తాకిడి సూచన

మద్రాసు, నవంబరు 27

మద్రాసుకు తిరిగి తుఫాను ప్రమాదంసంభవించేస్థితిఏర్పడింది. ఈ తాకిడి ఆంధ్ర ప్రదేశ్‌లోని నెల్లూరు, గుంటూరు, కృష్ణా జిల్లాలకు సైతం సంభవించవచ్చు.

నిన్న బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం తుఫానుగా ఉత్తరదిశ నేటి మధ్యాహ్నం 11.30 గంటల ప్రాంతానికి కడలూరుకు తూర్పుగా 450 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకరించబడివున్నది. ఇది రేపు సాయంత్రానికి మద్రాసు సమీపంలో తీరం తాకవచ్చునని మీనంబాకం వాతావరణ పరిశోధనాసంస్థ ప్రకటించింది.

ఈ తుఫాను మూలంగా సోమవారం రాత్రి మద్రాసు రాష్ట్రంలోని తంజావూర్, దక్షిణకర్నాట్, చెంగల్పట్ జిల్లాలలోను ఆంధ్రప్రదేశ్‌లోనినెల్లూరు, గుంటూరు, కృష్ణా జిల్లాలలోనూ గంటకు వంద కిలోమీటర్ల వేగంతో పెనుగాలులతోపాటు కుంభవృష్టి కురియవచ్చు.

ఆంధ్ర రాష్ట్రంలోని మిగతా కోస్తా ప్రాంతాల్లో సైతం భారీవర్షాలు కురియవచ్చు.

జంటనగరాల ప్రజా పోరాటానికి విజయం

బియ్యం ధరలు పెంచకుండా ప్రభుత్వ నిర్ణయం; తగినంతగా ధరల తగ్గింపు సాధనకై సమైక్య ప్రజా పోరాటానికి శ్రీ మక్దూం పిలుపు

[విశాలాంధ్ర విలేకరి]

హైదరాబాద్, నవంబరు 27

ప్రభుత్వం ధాన్యం ధరలను పెంచినప్పటికీ, జంటనగరాల్లో బియ్యంధరలను యథావిధిగా పెంచకుండావుండడం ప్రజా పోరాట విజయమేనని స్పష్టీకరిస్తూ, ఈధాన్యంధర తగినంతగా తగ్గింపును సాధించేందుకై కార్మిక తదితర ప్రజాసంఘాలు సమైక్యంగా పోరాటం కొనసాగించాలని ఉద్బోధిస్తూ కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ మక్దూం మొహియుద్దీన్ నేడిక్కడ ఒక ప్రకటన చేశారు.

• ప్రభుత్వం ధాన్యం ధరలను రూ. 38 నుండి రు. 41-50 పైసలకు పెంచినప్పటికీ, అమ్కుళ్ళ బియ్యం ధరను పెంచకుండా కిలో 70 పైసల చొప్పున యథాతథంగా వుంచుతూ నిర్ణయించినందుకు ప్రకటించారు. ఇది ప్రజా పోరాటం సాధించిన విజయమేనని ఆయన స్పష్టీకరించారు.

హైదరాబాద్‌నగరంలో అమ్కుళ్ళ బియ్యం ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ శ్రీ మక్దూం ఇటీవల 12 రోజులపాటు నిరాహార దీక్ష జరిపి, ముఖ్యమంత్రి హామీపై దీక్షను విరమించిన విషయం పాఠకులకు విదితమే.

శ్రీ మక్దూం మొహియుద్దీన్ నేడిక్కడ ఒక పత్రికా సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం ధాన్యం ధరలను పెంచినప్పటికీ తమకు కిలో 1 కి 79 పైసల నుండి 69 పైసలకు తగ్గింపుకు సాధ్యమేనని అన్నారు.

ముఖ్యమంత్రి అమ్మే బియ్యంధరను రు 65 ల 79 పైసలనుండి రు 64 ల 82 పైసలకు తగ్గించిన వ్యత్యాసం రేషనింగ్ అమలులో లేని ప్రాంతాలలోని ప్రజలు సైతం ప్రయోజనం పొందారన్నారు.

ఈ తగ్గింపుతోపాటు డీజిల్ అమ్మకం పార్టులు ఇచ్చే కమీషన్‌ను సైతం ప్రభుత్వం తగ్గించగలదని విశ్వాసం గలదన్నారు. ఏమైనప్పటికీ ప్రభుత్వం ఇంకా ఈ విషయంలో తన నిర్ణయం ప్రకటించవలసి వున్నదనీ, ఈ నిర్ణయం త్వరలోనే ప్రకటించబడగలదని తాను ఆశిస్తున్నానని అన్నారు.

ముఖ్యమంత్రితో చర్చలు

ఈ నెల 19 వ తేదీన తాను, కమ్యూనిస్టు నాయకులు శ్రీ పల్లాలపల్లి వెంకటేశ్వర్లు, మార్క్సిస్టు నాయకులు శ్రీ టి.నాగిరెడ్డి, ప్రజా

(మిగతా 5 వ పేజీలో)

సౌదీ అరేబియా సైనిక బలగాలు జోర్డాన్ అధీనం

దమస్కస్, నవంబరు 27

సౌదీ అరేబియా సైనిక బలగాలు జోర్డాన్‌కు చేరాయనీ, ఇవి మూడు ప్రాంతాల్లో నియమింపబడినాయనీ సిరియా అధికార అరబ్ వార్తాసంస్థ నేడిక్కడ ప్రకటించింది.

జోర్డాన్ ఇజ్రాయిల్ సరిహద్దు చాకీల నుండి జోర్డాన్ సైన్యాలు ఉపసంహరించబడి ఆస్థానంలో సౌదీఅరేబియా సైనికబలాలు నియమింపబడినట్లు తమ వార్తాసంస్థ తెలిసింది.

ఇజ్రాయిల్ ఘాతుకాలను త్రిప్పికొట్టే నిమిత్తం సౌదీ అరేబియా తన సైనికబలగాలను జోర్డాన్ అధీనంలో వుంచిన విషయం పాఠకులకు విదితమే.

రాజమండ్రిలో నిరాహారవ్రతులు రాజశేఖర్ పరామర్శ

రాజమండ్రి, నవంబరు 27

విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ సాధనకై ఇక్కడ జట్లవారిగా నిరాహారదీక్ష కొనసాగిస్తున్న నిరాహారవ్రతులను ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి ప్రధాన కార్యదర్శి శ్రీనీలం రాజశేఖరరెడ్డి నిన్న పరామర్శించారు.

నిరాహారదీక్షలు కొనసాగుతున్న అఖిలపక్ష కార్యావరణ కమిటి కేంద్రాన్ని, ఆంధ్ర స్టీల్‌ఫ్రంట్ కేంద్రాన్ని ఆయన సందర్శించి కొంతసేపు, అరెండు శిబిరాల్లోనూ గడిపారు.

నేడు అఖిలపక్ష కార్యావరణ కమిటి శిబిరంలో శ్రీయుతులు షేక్ బాజీ, యస్. రామకృష్ణారావు, నక్కా వెంకట్రావు, పద్మగల వెంకట్రావు, కె నాగూబ్ నిరాహార దీక్ష జరుపుతున్నారు. ఆంధ్ర స్టీల్‌ఫ్రంట్ శిబిరంలో 11 సంవత్సరాల బాలిక కుమారి పారిపిరెడ్డి లక్ష్మి, 9 సంవత్సరాల బాలిక కుమారి పారిపిరెడ్డి నారాయణమ్మ నేడు నిరాహారవ్రతం కొనసాగిస్తున్నారు.

సోవియట్ లూనా-12 విజయ యాత్ర

చంద్రో పరితలానికి సంబంధించిన అమూల్యమైన సమాచార సేకరణ

మాస్కో, నవంబరు 21

సోవియట్ శాస్త్రవేత్తలు చంద్రోపరితలంపై వాతావరణాన్ని పరిశోధించేటందుకోసం ప్రయోగించిన లూనా-12 యిప్పటికి 220 సార్లు చంద్రునిచుట్టూ పరిభ్రమించి, చాలా ముఖ్యమైన సమాచారం సేకరించిందనీ, అది ఇంకా తన కార్యక్రమాన్ని కొనసాగిస్తూనే వుందని 'టాస్' నేడు ప్రకటించింది.

ఆ ఉపగ్రహం చంద్రోపరి తలమీద ఎక్స్-రే, గామాకిరణాల ప్రసారం గురించిన సవివరమైన సమాచారం భూమిపైకి అందజేసింది. చంద్రునిచుట్టూ వాతావరణంలో సూర్యకాంతి తీక్షణతగురించి, ఉల్కాలగురించిన సమాచారంతోపాటు, స్పష్టమైన చంద్రోపరిత ఛాయాచిత్రాల్ని కూడా అందజేసింది.

లూనా 12 యిప్పటికి 18 లక్షల మైళ్ళ దూరం ప్రదక్షిణ చేసింది. భూమిపైనవున్న ప్రయోగ కేంద్రంతో దాని రేడియో సంబంధాలు యిప్పటికీ యథాతథంగానే వున్నవి.

సవరణ

6789 నెంబరుగల విద్యార్థి ఆంధ్ర విశ్వవిద్యాలయ మెట్రిక్ పరీక్షలో ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణుడైనారు. ఆ నెంబరు సరిగా పడనందుకు విచారిస్తున్నాం.

నంబూద్రిపాద్‌కు బిర్లా కితాబులు

కాలికట్ నవంబరు 26

వ్యాపార వ్యవహారాలపై తనను కేరళకు రప్పించిన గౌరవ ప్రతిష్ఠను న్యాయంగా శ్రీ నంబూద్రిపాద్‌కు చెందాలని, ప్రముఖ పారిశ్రామికవేత్త శ్రీ జి.డి. బిర్లా నేడిక్కడ అన్నారు.

వ్యాపార వ్యవహారాలపై కేరళకు వెళ్ళవద్దని భారత ప్రభుత్వంలోని అనేకమంది ప్రముఖులు నాకు సలహా యిచ్చారు. అయితే శ్రీ నంబూద్రిపాద్ లాభపాటయిన నా మనవిని అంగీకరించారు. ఇదియే కాంగ్రెస్ ప్రభుత్వం గూడా యిచ్చివుండేదనీ కాదు. అయితే దీని అర్థం మిమ్మల్ని కమ్యూనిస్టులను ఓటు చేయమనికాదు. నేనింకా కాంగ్రెస్‌వాదినే. కమ్యూనిస్టు పార్టీగానీ, లేక యేఇతరపార్టీగానీ. పాలించే యే రాష్ట్రమైనా పారిశ్రామికీకరణను త్రోసి వుచ్చదు.

ఈరోజు ఉదయం మలబార్ వాణిజ్య మండలి, నూతన భవనానికి ప్రారంభోత్సవం చేస్తూ బిర్లా అన్నారు.

శ్రీ నంబూద్రిపాద్ కేరళ ముఖ్యమంత్రిగా వున్న కాలంలో, మావూర్ వద్ద గ్వాలియర్, రేయాన్స్ ఫ్యాక్టరీ ప్రారంభింపబడానికి సంబంధించిన ఒప్పందం కుదిరింది

రష్యా, చైనా, భారత్ దేశాల ఐక్యత

ఆసియా సుస్థిరతకు హామీయని శ్రీ కె.పి.ఎస్. మీనన్

న్యూఢిల్లీ, నవంబరు 26

భారత - చైనా - సోవియట్ దేశాల మైత్రి ఆసియాలో సుస్థిరతకూ, ప్రపంచ శాంతికి గూడా నమ్మకమైన హామీ నిస్తుందని చైనాలో భారత ప్రభుత్వ మాజీ రాయబారి శ్రీ కె. పి. యస్. మీనన్ నేడిక్కడ ఒక సభలో చెప్పారు.

అయితే, 'హిందీ చీనీభాయి' భాయీ అనే నినాదాలుమనదేశంలో హర్షోద్గారాలనివంటి సమాధ్య, భారత-చైనాల మధ్య పునర్యుద్ధం సంభవించాల్సిందేనని ఆయన అన్నారు.

చైనాలో కమ్యూనిజం యేర్పడినా అది భారత చైనాల మధ్య మైత్రికి ప్రతిబంధకం కావాలని భారతదేశం అభిలషించింది. చైనా ప్రజాతంత్రరిపబ్లిక్‌ను మొట్టమొదటగుర్తించి నవిధిదిన్, భారతదేశాలు, బ్రిటన్‌వలె పూనిన లాడక్ మండా బక్యరాజ్యసమితిలో చైనా సభ్యత్వం కోసం కృషిచేస్తున్నది భారత దేశం అని ఆయన అన్నారు.

సోవియట్ చైనాల మధ్య విభేదాలు కేవలం నిరాంత సంబంధమైనవి మాత్రమేకావు. [illegible] రెడ్‌గార్డు ఉద్యమాన్ని గురించి ప్రస్తావించి, చైనా నాయకుల పిడివాద సిద్ధాంతా[illegible]

కృష్ణమీనన్‌కు బొంబాయి సీటు యివ్వాలని ప్రధాని

న్యూఢిల్లీ, నవంబరు 26

ఈశాన్య బొంబాయి లోక్‌సభ నియోజకవర్గంలో శ్రీ వి. కె. కృష్ణమీనన్‌కి కాంగ్రెస్ టికెట్టు యివ్వడానికి తాను అనుకూలంగా వున్నట్లు శ్రీమతి ఇందిరా గాంధీ నేడిక్కడ ప్రకటించారు.

కేంద్ర ఎన్నికల సంఘం కోర్కెమేరకు కాంగ్రెసు అధ్యక్షుడు కామరాజు తన నిర్ణయాన్ని ప్రకటించవలసి వుందని కూడా యిక్కడ ప్రెస్సు కాన్ఫరెన్సులో ప్రసంగిస్తూ, ప్రశ్నలకు సమాధానంగా ఆమె చెప్పారు.

నిన్నరాత్రి కేంద్ర ఎన్నికల సంఘ సమావేశంలో మీనన్ అభ్యర్థిత్వాన్ని తిరస్కరిస్తారనే అభిప్రాయంతో తాను సమావేశం నుండి వెళ్ళిపోయినట్లు ఆమె చెప్పారు.

మీనన్ ఈశాన్య బొంబాయి నియోజకవర్గంలో సమ్మతమవుతుంది. నియోజకవర్గ సభ్యులకు నేనచేస్తూండగా ఆయన ఆ నియోజక వర్గంలో స్థానం యివ్వడానికి అభిప్రాయ పడుతున్నానని, తాను కేంద్ర ఎన్నికల సంఘ సభ్యుల అభిప్రాయాలముందుంచి విన్నవిస్తానని ఆమె చెప్పారు.

ప్రస్తుతం ఉన్న సభ్యులను తొలగించరాదని సామాన్య సూత్రం అనుసరిస్తున్నామనీ, ఎన్నికల సంఘంలోని అనేకమంది సభ్యులు అదే విషయం తనతో చెప్పారనీ కూడా ఆమె అన్నారు.

కేంద్ర కాంగ్రెసు ఎన్నికల సంఘం చేసిన [illegible]

జపాన్‌కు సోవియట్ సాయం. చైనా నిందా ప్రచారం

పెకింగ్, నవంబర్ 26

ఇండోనేషియాలో పరిపాలనను హస్తగతం చేసుకొన్న సైనిక వర్గాన్ని సోవియట్ రివిజనిస్టు నాయకత్వం బలపరుస్తున్నదని నవచైనా వార్తాసంస్థ నేడు వ్యాఖ్యానించింది.

'సోవియట్ రివిజనిస్టు మఠా, వాళ్ళకు ఇండోనేషియా నూతన పాలకవర్గాన్ని ఆర్థిక రాజకీయ దోపిడీనిచ్చి కాపాడుతున్నది. ఆ మఠానకు సామ్రాజ్య వలసవాద వ్యతిరేక పోరాటాలకు మొగ్గుచూపుతూ చిత్రిస్తూ ప్రపంచ ప్రజాభిప్రాయాన్ని మభ్యపెడు[illegible] అన్నది అని ఆ పత్రిక వ్యాఖ్యానించింది.

ఆంధ్రా పి.యు.సి. మెట్రిక్ పరీక్షా ఫలితాలు

[2 వ పేజీ, 5 వ పేజీలలో]

గుంటూరు-జిల్లాలో రాజకీయ వివక్షతో బనాయించిన కేసులు ఉపసంహరించాలి: జిల్లా కమ్యూనిస్టు సమితి డిమాండ్

గుంటూరు, నవంబరు 27

గుంటూరుజిల్లాకమ్యూనిస్టు సమితి సమావేశం 25 వ తేదీ మధ్యాహ్నంనుండి శ్రీ యస్. హుసేనవారిగారి అధ్యక్షతను జిల్లా పార్టీ ఆఫీసులో జరిగింది.

సమావేశం ప్రారంభంలో విశాఖ ఉక్కు ఉద్యమ సందర్భంలో పోలీసుల తుపాకీ కాల్పులకు అసువులర్పించిన మృత వీరులకు జోహార్లు అర్పించారు. ఆ ఉద్యమ సందర్భంలో పోలీసుల దమన కాండను ఖండించుటమే పోలీసుల కాల్పులపై న్యాయ విచారణజరపాలని ఈ సందర్భంలో గుంటూరు, నర్సరావుపేట తదితర కేంద్రాలలో రాజకీయ వివక్షతతో బనాయించిన కేసుల్ని ఉపసంహరించాలని ఈ సమావేశం డిమాండ్ చేసింది.

అలాగే విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ స్థాపన ఉద్యమానికి బలం చేకూర్చుటకూ, రాష్ట్ర శాసన సభ సభ్యత్వానికి రాజీనామా ఇచ్చి వివిధ ప్రతిపక్ష శాసనసభ్యులను జిల్లా సమితి అభినందించింది.

గత సమావేశంలో చర్చించి పోటీచెయ్యటానికి నిర్ణయించిన 8 నియోజకవర్గాలలో అభ్యర్థులను నిర్ణయించి రాష్ట్ర కమ్యూనిస్టు సమితికి తెలియచేసింది. మిగిలిన నియోజకవర్గాల పరిస్థితిని సమీక్షించటం జరిగింది. ఆ నియోజకవర్గాలలో ఇతర ప్రతిపక్షాలతో సంప్రదింపులు జరపనందున ఏర్పడే పరిణామాలపై ఆధారపడి అభ్యర్థుల నిర్ణయం చెయ్యాలని నిర్ణయించారు.

పై నిర్ణయాలను గురించి చర్చించేందుకే ఈ క్రింది తేదీలలో తాలూకా కమ్యూనిస్టు సమితులుసమావేశంజరపటానికినిర్ణయించారు

బాపట్ల తాలూకా సమావేశం వీరాలలో 27 వ తేదీన ఉదయం 11 గంటలకు జరుగుతుంది. జిల్లా పార్టీ కార్యదర్శి శ్రీకృష్ణ, గిరిప్రసాద్‌గార్లు హాజరవుతారు.

ఒంగోలు తాలూకా కౌన్సిల్ సమావేశం 29 వ తేదీ ఒంగోలులో జరుగుతుంది. శ్రీకృష్ణ హాజరవుతారు.

గుంటూరు తాలూకా 3 వ తేదీ మధ్యాహ్నము 12 గం. కు సంగళగిరిలో జరుగుతుంది. శ్రీ సంగులూరు కోటేశ్వరరావు, పి. గంగాధరరావు హాజరవుతారు.

నర్సరావుపేట తాలూకా సమితి 30 వ తేదీ ఉదయం 11 గంటలకు జరుగుతుంది. శ్రీకృష్ణ హాజరవుతారు.

పిడుగురాళ్ళ తాలూకా సమితి: 30 వ తేదీ పిడుగురాళ్ళలో జరుగుతుంది. శ్రీ మందపాటి నాగిరెడ్డి, శ్రీ బొల్లు కృపానందం హాజరవుతారు. గుంటూరు పట్టణ సమితి సమావేశం 2 వ మధ్యాహ్నం 11 గంటలకు జరుగుతుంది. శ్రీ కృష్ణ హాజరవుతారు.

నిడ్డీ, నవంబరు 26

ఆస్ట్రేలియా ప్రధాని హెరాల్డ్ హోల్ట్ ప్రభుత్వాన్ని ఆస్ట్రేలియా పోట్లు తిరిగి ఎన్నుకున్నారు.

వియత్నాంలో డాన్సర్ అనుసరిస్తున్న యుద్ధవిధానాన్ని హోల్ట్ ప్రభుత్వం బలపరుస్తూంది. వియత్నాం యుద్ధంలో ఆస్ట్రేలియా పాల్గొనడాన్ని ప్రతిపక్షమైన లేబరుపార్టీ పూర్తిగా వ్యతిరేకించింది.

అరబ్ - భారత్‌ల మధ్య అపోహలు సామ్రాజ్యవాదుల సృష్టి ఫలితమే: భారత్‌లోని అరబ్‌లీగ్ ముఖ్యప్రతినిధి స్పష్టీకరణ

న్యూఢిల్లీ, నవంబరు 27

భారత - అరబ్ ప్రజలమధ్య తరచుగా అపోహలు సామ్రాజ్యవాదులు సృష్టించినవేనని భారత దేశంలోని అరబ్ దేశాల సమాఖ్య ప్రధాన ప్రతినిధి డా॥ క్లోవిస్ మాస్కావిడ్ నేడిక్కడ ఉద్ఘాటించారు.

పాక్ - ఇస్లాం ఉద్యమం ఒక రాజకీయ ఉద్యమమని చెప్పడాన్ని అరబ్‌లీగ్ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని ఆయన అన్నారు.

5 సంవత్సరాల పాటు భారతదేశంలో అరబ్‌లీగ్ ముఖ్య ప్రతినిధిగా వున్న డా॥ క్లోవిస్ పదవీ విరమణతీరి డిశంబరు 5 వ తేదీన తన స్వదేశం వెళ్ళిపోతున్నారు.

ఈ సందర్భంగా ఆయన నేడిక్కడ పత్రికలవారితో మాట్లాడుతూ పాక్ ఇస్లాం మతానికీ యూదు, మతతత్వానికీ సంబంధం వున్నదని చెప్పారు.

పాక్ ఇస్లాం ఉద్యమం తప్పయినప్పటికీ ఒప్పయినప్పటికీ, అది ప్రధానంగా ముస్లిం జనాభాగల విభిన్న దేశాలమధ్య ఏదో ఒక తరహా బంధాన్ని ప్రతిపాదిస్తున్నదన్నారు. ఇది ఏ దేశంలోని ముస్లిం జనాభా ఆ దేశం లోనే వుండాలంటున్నారనీ, కాని యూదు మతతత్వం మాత్రం ప్రపంచంలో ఉన్న యూదులందరూ ఆయా దేశాల్లో జాతి జీవనంలో యూదు సమైక్యతను భగ్నంచేసి జెరూసలెం తరలి రావాలని కోరుతున్నదనీ ఆయన అన్నారు.

తన పదవీకాలంలో భారత - అరబ్ జనాల మధ్య తరచుగా అపోహలు, ఇబ్బందులు కలిగాయనడంలో దాపరికమేమీ లేదన్నారు. ఆయన తన తాత్కాలిక అభిప్రాయాలను తట్టుకోనేందుకు అవసరమైన పటిష్టవంతమైన బంధుత్వ భారత-అరబ్ దేశాలమధ్య గలదన్నారు. అందువల్ల తాత్కాలిక అవరోధాలు తొలగిపోతాయన్నారు.

భారత - అరబ్ దేశాలమధ్య సమానత్వ

(మిగతా 5 వ పేజీలో)

లక్ష్య సాధనవరకూ శ్రీ శేషయ్య నిరశనం

27 పౌన్లు బరువు కోల్పోయి, మాట్లాడేశక్తి సైతం లేక విషమిస్తున్న ఆరోగ్య పరిస్థితి

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, నవంబరు 27

విశాఖలో ఉక్కుఫ్యాక్టరీ నిర్మించగలమని కేంద్రం వాగ్దానం చేసేవరకూ శ్రీ పత్తి శేషయ్య తన నిరాహారవ్రతాన్ని కొనసాగించగలరని శ్రీ కృష్ణానంద్ తిలక్ నేడిక్కడ ఒక ప్రకటన చేశారు.

గత 27 రోజులుగా నిరాహారదీక్ష కొనసాగిస్తున్న శ్రీ శేషయ్య 27 పౌన్లు బరువు కోల్పోయారు. ఆయన ఆరోగ్యం రోజు రోజుకూ తీవ్రంగా విషమిస్తున్నది.

ఆయన అత్యంత దీనస్థితిలో కనీసం మాట్లాడేస్థితిలో సైతం లేరు. శ్రీ శేషయ్యకు విద్యార్థులనుండీ, విద్యార్థి సంఘాలనుండీ అనేక విద్యాసంస్థల నుండీ అసంఖ్యాకంగా ఉత్తరాలు వస్తున్నాయి.

విశాలాంధ్ర

ఆహారమంత్రికి ఉద్వాసన

ఆహార మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం 20 లక్షల టన్నుల ఆహార ధాన్యాలను పి. యల్. 480 క్రింద మనదేశానికి మంజూరు చేయబోతున్నదని అమెరికా అధ్యక్షుని బొదార్యాన్ని పొగడుతూ కొన్ని నెలలుగా కాలక్షేపంచేశారు. కేవలం అమెరికన్ దిగుమతులపై ఆధారపడటం సరికాదన్న కమ్యూనిస్టులపై అభాండాలు వేశారు. అన్నార్తులకు ఆకలితీర్చడం కంటే కాటక పరిస్థితులను వినియోగించుకోవాలని తాపత్రయ పడుతున్నట్లుగా నిందారోపణలు చేశారు. బుద్ధి పూర్వకంగానే ఆహారమంత్రి ప్రతిపక్షాలపై ఇలాంటి అబద్ధ ప్రచారానికి పూనుకున్నారు.

కాని అమెరికన్ అధ్యక్షుడు జాన్సన్ ఆహార ధాన్యాల సరఫరాను ఆపుచేస్తూ హుకుం జారీచేసినందున ఆహారమంత్రి ఆశలన్నీ తలక్రిందు లయ్యాయి. బీహారు, ఉత్తరప్రదేశ్‌లో వర్షాభావం వల్ల పంటలు పూర్తిగా దెబ్బతిన్న సమయంలో ఇలాజరగడంతో ఆహార మంత్రి నిర్మించిన ఆకాశహర్మ్యం పేకమేడలా కూలిపోయింది. ఆహారరేషన్లు తగ్గించాలనీ, ఇతర ప్రాంతాలకు రేషనింగు విస్తరించరాదనీ, ప్రభుత్వం నిర్ణయించబోతున్నదని వార్తలు తెలుపుతున్నాయి.

భారత ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి, దాసోహం చేసుకోవాలనే దృష్టితోనే క్లిష్టసమయంలో ఆహార సప్లయిలను ఆపుచేయించే ఉత్తరువును అధ్యక్షుడు జాన్సన్ జారీచేశాడనడంలో ఎలాంటి సందేహం లేదు. ఎన్నికల ముందు ఇలాంటి పరీక్ష జరిగితే కాంగ్రెసు ప్రభుత్వం గెలుతుందనే ధీమాతోనే ఈ పన్నాగాలే వేశాడు.

అమెరికా యెన్ని అవమానాలు చేసినా, దాని చర్యలను సమర్థించేందుకు, దయా దాక్షిణ్యాల కొరకు ఎదురు చూసేందుకు సంసిద్ధంగా వుండే తాబేదారులు పాలకవర్గంలో ఇప్పటికీవున్నారు. వారిదుష్ట సలహాలను పాటించడం వల్లనే ప్రభుత్వం ప్రస్తుత అధోగతికి దారితీసింది. తాబేదార్లుగా వ్యవహరించుతున్న శ్రీయుతులు పాటిల్, అశోక మెహతా, సుబ్రహ్మణ్యంగారలు బాధ్యతాయుత పదవుల్లో వున్నంత కాలం అమెరికా దెదిరింపులకు లొంగిపోయే ప్రమాదంవుంది.

కాబట్టి, ఆహార మంత్రి సుబ్రహ్మణ్యాన్ని తదితర తాబేదార్లను మంత్రివర్గా న్నుంచి తక్షణం తొలగించాలని ఆందోళన చేయడం ప్రజాస్వామ్య వాదులందరి కర్తవ్యం. ప్రస్తుత కొరతను తీర్చుకొనేందుకు ఇతర దేశాలనుండి దిగుమతులు తప్పనిసరైనప్పటికీ, ఆహార స్వయం సమృద్ధికి అవసరమైన జాతీయ ఆహార విధానాన్ని రూపొందించాలని ఎలుగెత్తి చాటాలి.

ముఖ్యంగా, దున్నే వాడికి భూమిపై హక్కునిచ్చే భూసంస్కరణలను వెంటనే అమలుజరపాలి. రైతులకు అధికపంటలు పండించేందుకు సరపతి సౌకర్యాలు కలిగించాలి. ఆహారధాన్యాల బోకు వ్యాపారాన్ని ప్రభుత్వం చేపట్టాలి. రైతాంగం అమ్మే మిగులు ధాన్యమంతటినీ కొనేందుకు, రైతులకవసరమైన వ్యవసాయ పనిముట్లు, ఎరువులు వగైరా నిర్ణీత ధరలకు అందజేసేందుకు పూర్తి బాధ్యతను ప్రభుత్వమే తీసుకోవాలి.

ప్రస్తుత ఆహార సంక్షోభానికి బాధ్యులైన అమెరికన్ తాబేదార్లను ముఖ్యంగా సుబ్రహ్మణ్యాన్ని తక్షణమే తొలగించాలనే నినాదం భారతదేశం నలుమూలలా ప్రతిధ్వనింపచేయాలి. అమెరికన్ దెబ్బరింపులకు తలవొంచబోమని, దేశగౌరవ ప్రతిష్ఠలను కాపాడుకునే దీక్షాశక్తులు భారత ప్రజలకు వున్నాయని నిరూపించుకుందాం!

ఆంధ్రయూనివర్శిటీ పి.యు.సి. మెట్రిక్ పరీక్షాఫలితాలు

వాల్తేరు, నవంబరు 27

1966 సెప్టెంబరు నెలలో ఆంధ్ర విశ్వవిద్యాలయం నిర్వహించిన పి. యు. సి. పరీక్షలో ఉత్తీర్ణులయిన విద్యార్థుల జాబితా.

ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులు : లేరు.

ద్వితీయ శ్రేణిలో ఉత్తీర్ణులు : 352 74 1237 46 1699 2436 3752 3962 3995 4461 89 5008 5260 5691 5714 6142 18 29 55.

తృతీయశ్రేణిలో ఉత్తీర్ణులు : 16 25 34 343 351 372 537 629 31 40 42 50 932 37 42 48 1047 60 66 1198 1204 06 15 16 20 22 24 1492 1668 70 74 77 83 94 1700 02 09 11 14 16 23 26 30 31 37 2137 42 54 316 414 17 18 22 23 34 52 63 64 73 78 3053 55 72 73 74 78 83 276 507 20 21 773 77 967 88 90 92 4005 07 11 14 17 21 23 428 74 88 89 502 04 06 794 803 06 995 97 5006 29 31 32 245-A 46 59 336-A 54 56 659 72 82 85 704 07 10 12 20 24 25 31 6106 18 21 25 26 29 30 53 59 60 61.

పార్టు I లో ఉత్తీర్ణులు: 2 13 18 19 37 45 54 55 59 60 66 69 71 73 77 78 89 93 102 04 11 13 14 18 23 24 25 27 29 29 31 32 34 35 37 38 39 40 45 46 49 51 52 53 54 57 58 59 60 62 64 65 68 73 81 85 88 90 203 09 10 16 17 19 20 22 25 28 29 33 34 35 37 44 47 49 50 52 54 55 57 61 63 64 66 67 70 72 79 83 85 338 47 50 55 59 70 76 79 82 96 400 01 15 20 24 28 33 36 37 41 42 45 46 47 50 నుండి 56 61 69 72 73 76 77 81 82 86 88 539 43 45 46 54 57 62 64 65 నుండి 69 71 72 73 75 79 81 82 83 85 86 87 88 89 611 41 54 55 61 62 63 64 66 69 70 72 74 77 78 80 91 93 96 98 704 05 07 11 12 13 16 17 18 19 20 21 24 26 29 30 31 32 33 34 35 37 39 41 44 45 48 47 56-A 58 59 62 63 64 65 66 68 69 74 75 76 79 80 81 82 85 87 89 90 91 94 95 96 97 99 800 01-A 02 03 05 06 07 09 10 11 13 24 27 28 29 30 34 38 40 42 44 48 923 31 33 36 43 44 50 52 56 63 65 66 70 72 75 77 78 79 80 81 82 83 84 85 86 87 88 89 95 96 97 98 99 1000 01 03 04 06 07 08 09 11 15 16 41 55 56 59 62 64 65 67 68 71 72 73 76 77 78 81 88 95 1102 03 08 09 10 11 12 13 14 16 17 18 21 24 25 27 29 31 33 34 35 36 40 41 42 44 45 47 50 51 57 58 59 60 97

1203 07 17 25 30 31 44 49 50 51 52 56 58 59 63 65 67 70 71 75 79 80 82 85 88 89 92 94 99.

1301 03 06 07 15 17 19 22 24 25 26 27 29 30 32 నుండి 40 42 నుండి 47 50 51-52 54 55 59 64 66 67 70 71 72 74 75 78 79 81 83 84-87 88 89 01 94 96 98.

1403-06 07 19 13-20 21 25 26 31 34 37 40 93 98 99.

1503-A 05 09 10 11 14 14-A 22 25 28 49 52 59 62 64 67 68 70 71 72 73 75 79 81 87 89 91 92 93 94 99 1600-A 02 04 07 08 11 13 15 21 34 35 41 42 90 92 1707 13 18 19 27 28 40 41 45 47 49 54 55 57 63 64 65 66 68 69 70 78 80 88 91 92 94 97 1802 04 06 07 08 09 13 15 16 18 27 29 32 34 35 36 39 40 41 57 60 61 63 64 65 66 69 70 71 73 74 75 76 79 80 81 84 85 86 90 92 95 1900 03 05 నుండి 10 12 15 16 17 18 20 24 25 27 29 31 32 33 34 36 37 40 46 52 60 61.

2048 49 53 54 55 62 63 64 66 69 71 73 74 76 79 81 82 86 87 91 92 93 95 97 98 100 02 31 66 68 69 72 78 87 88 91 99 206 18 24 32 35 36 37 42 43 45 46 50 51 53 58 59 62 63 64 65 69 71 72 76 78 79 80 81 84 85 88 89 93 94 95 98 300 02 04 05 06 07 09 11 నుండి 17 19 20 21 23 27 42 46 419 20 21 25 26 27 31 35 38 39 44 65 66 74 79 83 85 87 88 93 94 96 501 05 06 07 17 22 29 30 31 41 45 47 49 54 57 71 77 79 81 82 88 90 91 98 607 08 09 10 11 13 14 17 18 20 21 22 23 27 30 31 35 39 40 41 43 44 49 49 50 54-56 61 62 66 69 74 81 85 87 95 96 700 02 12 15 19 20 21 25 26 30 31 33 37 39 41 49 51 53 59 67 68 73 75 79 80 81 82 85 882 84 88 89 90-A 91 94 99 904 05 08 10 12 14 17 18 19 40 44 45 58 59 62 69 70 71 74 80 81 84 86 87 88 90 91 92 93

3001 02 03 04 08 09 15 16 20 51 63 68 71 80 90 94 97 100 02 05 06 08 22 25 26 29 33 34 35 36 38 40 41 45 48 50 51 53 60 62 33 65 66 67 68 69 71 73 నుండి 76 77 82 85 87 90 91 95 96 201 04 06 07 13 14 15 20 21 22 25 28 29 30 64 70 91 92 93 302 05 07 13 14 25 31 32 50 51 53 56 59 60 73 74 75 78 83 85 86 91 92 93 94 96 07 99 400 05 12 14 17 19 20 25 26 33 34 35 36 37 38 39 43 46 51 52 53 60 3515 19 23 30 32 35 37 41 42 44 46 48-A 49 52 56 60 63 66 72 73 74 75 76 77 82 89 90 93 94 97 98 99 602 03 05 06 07 08 09 10 11 12 14 15 16 17 18 19 20 22 25 31 32 34 38 40 41 42 43 44 45 48 49 51 52 నుండి 56 58 89 703 05 06 14 15 66 18 19 21 26 30 70 83 87 89 91 92 95 96 97 98 800 01 06 07 10 12 14 16 17 19 20 21 27 29 30 31 33 34 35 45 46 47 48 50 55 56 57 58 60 65 66 72 73 74 76 నుండి 83 86 నుండి 90 92 నుండి 900 02 04 నుండి 10 12 నుండి 15 17 నుండి 21 24 27 29 29 32 68 69 70 81 85 87

4002 03 45 24 26 27 38 41 43 45 47 64 66 67 70 72 78 83 84 86 91 93 95 96 102 నుండి 05 10 12 16 18 24 25 26 37 38 43 53 62 63 64 70 71 73 79 80 83 86 88 95 99 200 01 04 07 09 10 13 14 16 17 18 22 23 24 31 35 36 40 41 43 44 47 49 55 57 58 63 65 67 68 70 72 73 75 84 86 87 88 89 96 97 98 302 04 06 07 09 12 13 16 25 27 30 35 43 45 422 97 54 73 76 79 500 07 10 12 13 16 31 37 43 48 51 52 58 66 70 75 76 86 87 89 90 92 93 94 95 96 99 600 02 04 05 06 07 09 11 నుండి 14 23 24 29 34 38 41 43 44 50 55 56 57 62 65 75 78 79 81 86 91 95 96 703 13 16 90 92 93 95 800 01 09 11 12 24 26 35 81 43 44 51 54 56 58 60 61 64 65 66 67 69 70 71 73 77 78 79 80 82 85 90 91 నుండి 95 98 900 04 05 10 14 17 19 21 22 23 27 28 29 30 70 74 87 93.

5001 05 19 25 26 34 35 36 37 39 40 41 42 44 46 47 48 50 51 57 61 62 66 68 71 74 75 76 77 78 84 86 89 90 93 94 95 98 99 101 02 03 04 09 13 18 22 30 33 72 73 74 79 90 91 93 94 95 203 06 08 09 10 11 14 16 18 20 22 23-25 33 45 68 69 70 72 73 74 77 నుండి 90 93 94-A 98 99 302 నుండి 09 36 42 47 51 57 58 60 64 65 67 69 71 72 74 76 78 79 80 82 84 87 89 90 94 95 98 99 401 02 05 06 07 08 10 12 14 16 17 19 20 22 25 26 27 29 33 34 35 36 37 39 40 41 42 43 44 45 52 59 60 61 62 67 69 71 74 77 80 84 85 86 87 89 93 96 98 99 500 02 08 04 07 16 18 20 22 31 32 34 36 38 39 40 42 43 47 49 57 58 59 60 62 65 66 70 72 73 74 75 76 77 80 82 83 86 88 91 92 95 98 600 01 06 09 53 76 84 95 98 703 35 43 46 47 60 63 66 76 78 81 82 89 95 98 802 03 05 07 16 27 28 33 39 40 41 42 43 51 52 53 54 56 59 67 70 73 78 79 81 85 88 89 90 91 02 04 901 02 05 06 11 13 20 27 31 35 37 41 46 49 51 54 56 57 58 61 62 63 64 65 71 72 74 75 76 78 81 83 86 92 93 95 96 97 98 6000 113 20 31 33 40 41 44 47 49 51 52 57 65 83 86 91 214 15 16 18 19 21 22 25 33 34 35 36 41 43 44 45 46 49 50 51 54 56 60 64 66 67 70 71 73 74 75 76 77 83 84 86 87 96 97 98 300 02-03 06 07 10 11 12 14 15 18 21 22 29 30 33 37 40 41 403 09 14 13 14 17 21 23 24 25 26 27 29 30 37 41 42 47 52 53 55 59 61 64 66 67.

పార్టు II లో ఉత్తీర్ణులు

1 2 5 9 10 12 17 18 19 21 22 26 27 29 31 36 37 42 నుండి 47 49 52 నుండి 57 59 60 61 64 నుండి 67 121 286 90 332 35 39 42 44 45 47 నుండి 50 53 54 56 57 59 61 62 65 నుండి 71 73 76 78 79 80 82 84 85 88 91 412 91 92 93 535 39 42 43 46 49 49 51 54 603 నుండి 07 15 23 26 30 32 33 35 37 39 39 41 43 46 48 51 53 54 55 58 59 61 నుండి 64 66 67 నుండి 72 74 నుండి 80 82 83 89 91 93 94 741 50 52 నుండి 55 866 67 68 923 29 34 35 36 39 43 44 47 50 52 56 57 58 65

1041 44 50 51 52 53 56 57 58 59 62 64 65 67 69 71 72 73 75 నుండి 79 81 161 65 94 97 99 202 07 11 14 17 19 25 29 33 34 35 47 49 నుండి 52 56 58 59 63 68 442 49-A 44 90-A 94 95 98 99 536 37 39 40 41 46 49 50 51 52 55 56 59 61 62 65 66 67 68 70 71 72 73 74 75 77 643 45 46 71 75 76 78 80 84 85 87 88 90 91 93 95 96 97 98 704 05 06 07 09 10 15 17 18 21 25 27 28 29 32 33 34 35 39 40 41 45 47 50 52 54 55 57 58 60 63 64 65 66 67 68 69 70 73 74 75 76 77 78 80 82 84 843 45 46 47 49 50 51 52 965 66 67 69 71 72 73.

2049 2127 29 35 36 56 59 61 65 66 68 69 71 72 75 76 78 79 85 86 87 88 89 91 93 95 240 41 350 51 90 93 94 97 400 01 04 05 07 10 11 20 21 24 25 26 27 29 30 35 38 42 43 44 47 50 51 53 57 60 61 62 65 65-A 66 67 71 74 76 79 83 84 నుండి 88 93 96 97 501 02 04 నుండి 07 12 14 16 17 19 20 22 23 24 26 29 నుండి 35 39 41 42 43 603 781 90 నుండి 93 880 82 83 84 86 931 32 34 35 37 నుండి 40 43 44.

3042 47 49 49 50 51 54 56 నుండి 59 60 62 63 64 70 75 77 78 80 81 84 87 90 91 93 94 100 02 03 05 234 35 54 66 72 79 81 82 86 87 91 92 93 342 44 437 నుండి 500 03 10 14 నుండి 16 19 22 నుండి 32 35 37 నుండి 45 659 నుండి 61 89 90 92 751 56 59 62 65 67 68 70 71 74 75 78 79 82 83 85 86 87 89 91 92 93 95 96 97 98 800 01 02 05 06 07 09 10 995 98 97 64 69 69 70 73 81 83 85 87 89 91 93 94 96 97 99

4000 01 02 03 04 09 10 13 15 16 18 19 22 24 25 26 27 32 33 37 38 39 40 41 43 44 45 46 47 49 50 52 54-A 55 56 57 59 64 65 66 67 70 156 58 59 350 51 52 53 54 56 419 22 24 25 30 32 33 37 45 47 50 54 57 58 59 60 66 67 68 71 72 73 75 76 79 84 85 86 90 93 95 96 97 99 500 01 03 05 07 10 12 13 14 16 17 18 24 27 31 32 33 34 38 82 83 84 85 782 85 87 90 92 93 95 98 800 01 02 04 07 07 11 12 14 20 22 23 24 26 27 31 35 337 39 66 67 81 82 83 87 89 90 91 నుండి 94.

5000 01 05 11 12 18 19 22 23 26 33 నుండి 42 44 45 నుండి 48 50 51 134 నుండి 40 67 72 73 74 76 78 79 80 234 35 36 40 43 44 45 47 53 54 54-A 55 56 57 61 62 65 66 68. 311 34 36 38 41-A 45 46 47 52 57 58 60 63 64 65 67 నుండి 71 74 76 నుండి 80 82 84 87 89 90 91 93 94 95 98 99 400 01 02 08 612 13 14 19 47 50 53 54 57 58 61 63 64 66 67 69 70 76 79 81 83 84 87 88 89 92 93 94 95 97 98 700 01-2 03 05 06 09 11 21 23 27 32 నుండి 36 38 43 45 నుండి 48 50 51 53 55 56 60 62 నుండి 69 76 830 32.

6004 06 07 11 12 14 15 17 18 98 99 100 02 03 04 07 09 10 13 14 15 17 20 31 33 35 36 39 40 41 43 44 46 47 48 49 51 52 54 57 62 65 66 67 68 70 72 75 78 80 81 247 43 350 52 408 09-35 36 37 50

పార్టు III లో ఉత్తీర్ణులు

9 13 33 67 71 75 76 77 78 82 89 97 102 03 09 11 14 292 93 95 300 02 03 06 10 12 13 14 15 17 19 23 25 26 29 63 96 400 03 10 12 95 98 99 500 01 02 04 07 09 09 13 14 15 16 17 22 23 25 28 29 30 33 57 62 63 98 601 29 34 702 16 18 24 28 29 30 31 32 34 35 37 39 41 45 46 50 52 53 54 55 875 77 84 90 92 93 94 97 900 03 05 06 08 09 10 14 16 నుండి 19 24 నుండి 27 45 66 75.

1017 22 25 26 28 33 34 37 40 54 57 88 163 75 76 81 82 84 86 87 89 92 93 208 19 70 71 82 85 89 92 94 97 99 1301 03 04 06 15 445 46 48 50 55 63 67 69 70 72 73 75 77 83 85 527 28 29 31 32 33 36 42 43 61 82 85 87 643 49 53 55 57 60 61 62 63 64 65 66 67 75 80 81 84 92 97 733 34 88 92 97 803 09 11 12 13 15 16 18 25 32 36 39 40 41 45 47 48 52 976 85 87 90 94 99

2003 04 07-09 12 16 17 18 20 21 22 23 24 25 27 29 31 34 35 41 42 43 45 46 47 53 54 57 63 64 107 10 16 21 22 23 24 29 (5) 99 206 18 26 30 31 32 36 37-40 41 354 56 57 76 80 81 82 84 85 87 88 89 90 411 12 62 545 54 55 57 70 71 77 79 82 85 94 93 603 800 03 04 23 26 30 39 40 44 45 47 49 50 51 53 56 57 59 62 64 65 69 79 89 90 90-A 91 94 920 22 23 24 27 45 56 57 58 62 64 69

3026 28 29 36 38 71 84 106 08 15 20 21 22 25 26 29 29 30 31 241 43 47 50 55 56 57 58 60 62 321 25 29 31 32 35 37 38 44 65 74 77 86 88 89 92 93 99 512 24 25 46 52 56 62 63 65 66 70 666 67 68 70 71 74 76 78 80 81 83 85 705 06 39-A 39 41 44 53 54 56 79 82 812 20 27 నుండి 32 34 941 43 46 48 49 50 54 56 60 61 64 91.

4025 72 82 93 102 03 04 10 12 16 18 24 28 37 48 52 58 361 62 62-A 68 71 74 76 78 80 81 86 89 90 94 96 405 06 07 10 16 22 34 36 40 41 56 59 80 93 503 05 37 41 43 52 58 65 66 71 75 76 82 84 85 723 24 31 34 35 37 39 40 41 42 47 52 53 55 59 61 62 64 66 67 68 69 72 74 75 81 88 803 43 44 46-A 50 51 56 58 60 643 45 47 51 53 58 59 60 63 82 96

5057 60 61 150 57 61 63 82 85 90 91 229 నుండి 33 62 70 72 312 14 19 20 23 26 27 28 80 45 406 10 15 16 19 25 28 35 36 37 39 40 41 42 43 44 45 52 620 26 27 27-A 28 33 34 35 37 43 43 49 71 78 81 89 93 723 78 81 84 85 93 98 802 03 04 05 09 16 17 27 28 32.

6023 25 26 32 36 37 38 41 43 45 50 60 61 62 66 68 73 75 77 78 88 90 92 95 96 110 43 62 83 91 96 204 14 15 16 18 19 21 22 25 33 34 44 48 353 58 60 63 64 70 71 73 76 77 80 81 82 83 84 85 87 88 89 90 94 95 96 97 98 402 05 07 14 16 42 50 68 69 71.

యీ దిగువ నెంబర్లు ఫలితాలు తర్వాత ప్రకటించబడుతాయి.

91 621-A 1018 1104 1712 51 2061 38 2107 26 62 2216 3030 3111 3315 3904 4117 4780 4875-A 97 5334-A 5535 5904 6123 34 6323.

శ. దిగువ నెంబర్లు ఆపివేయబడినవి.

24 91 333 36 40 46 67 538 59 91 921 1064A 74 1130 34A 1309 1432 91 503 08 47 60 637 39 891 2051 147 370 441 72 75 817 87 3011 107 236 473 578 691 701 17 24 38 50 84 808 15 24 966 4058 63 115 49 314 561 617 737 955 76 5007 141 51 258 409 603 47 780 96 921 37 44 67 91 6035 49 101 28

మెట్రిక్యులేషన్ పరీక్షలలో ఉత్తీర్ణులైన విద్యార్థులు

ప్రథమ శ్రేణిలో : 116 117 520 1472 1752 56 68 72 1819 24 30 99 1914 2019 21 2145 55 2203 33 2401 63 65 76 2505 21 22 30 2700 25 57 3045 3103 22 79 98 3205 42 3538 3621 70 3799 3847 95 4551 4706 4765 4818

(మిగతా 6వ పేజీలో)

అమెరికా రాయబార కార్యాలయంలో బీహార్ ముఖ్యమంత్రి సహాయ్ లాలూచీ

కొన్ని కరువు నివారణ కార్యక్రమాలు కేర్ సంస్థలకు అప్పగింత

పాట్నా, నవంబరు 26

బీహార్ ఇతప్రాంతాల్లో కరువునివారణ పనులనూ, సహాయ కార్యక్రమాలనూ అమెరికన్ సంస్థలకు అప్పగించి బీహార్ కాంగ్రెసు మంత్రులు తమ ముఠా తగాదాల్లో ఎన్నికల సన్నాహాలలో పడిపోయారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి కె. బి. సాహేసు ఎర్నాకులం ఎ. ఐ. సి. సి. సమావేశం నుంచి కలకత్తా మీదుగా పాట్నా తిరిగి వచ్చారు. కలకత్తాలో మజ్లిసేసి తమ రాష్ట్రంలో కరువు నివారణ పనుల గురించి మన దేశంలోని అమెరికా రాయబార కార్యాలయానికి చెందిన లియొనార్డ్ వాస్ అనే రాజకీయ సలహాదారుతో సమాలోచనలు జరిపారు. ముఖ్యమంత్రి అతనాదికి తన కరువు పరిస్థితి గురించి సవివరంగా విన్నవించుకున్నారు. డాలర్ రాజప్రతినిధి అతడ్డి అనుకుంటామని వాగ్దానం చేశారు.

తదుపరి అమెరికా రాయబార కార్యాలయానికి చెందిన రెండు ఉన్నతాధికార ప్రతినిధి వర్గాలు ఒకటి ఢిల్లీనుంచి, మరొకటి కలకత్తానుంచి పాట్నావచ్చి రాష్ట్ర మంత్రులతో మంతనాలాడి 'కరువు పరిస్థితిని అధ్యయనం' చేశాయి. వాళ్ళెవరూ రాజధానిలోని సచివాలయం దాటి గ్రామ ప్రాంతాలకు వెళ్ళలేదు. ఏర్పాట్లు, ఒప్పందాలు అన్నీ అక్కడే జరిగిపోయాయి.

కరువు నివారణ కార్యక్రమాల్లో ప్రధాన భాగం అమెరికన్లు నిర్వాటు చేసిన ఒక సహాయకమిటీకి అప్పగించి పెట్టడం జరిగింది.

ఈ సంస్థ పెద్ద లక్ష్యంగా తన యంత్రాంగాన్ని నిర్వాటుచేయగోరాలంటోంది. వారికాలు ఉద్యోగాలకోసం దరఖాస్తులు పెట్టుకోవలసిందిగా యీ సంస్థ రాష్ట్రంలోని అన్ని పెద్ద పత్రికలకు ఛార్జీ ప్రకటనలిచ్చింది.

దానికి తోడు. 'కేర్' అనే మరో అమెరికన్ సంస్థకూడా రంగం మీదకు వచ్చింది. ప్రపంచం నలుమూలలా యిలాంటి ధర్మకార్యాలకు కంకణం కట్టుకున్న మరోసంస్థ. అది, నిశాఖలు అనేకం యింతవరకే మన దేశంలో పనిచేస్తున్నది. పాఠశాలల్లో బాలబాలికలకు పాలపంచే పనిని యీవత్తూ యీ సంస్థకే అప్పగించారు.

(ఈ మధ్యనే ఈ కేర్‌సంస్థ పనిగురించి ఒరిస్సాలో చాలాగొడవలొచ్చాయి. పాఠశాలల్లో పనిచేస్తేకు ఒక్కో గ్లాసెడు పాలిచ్చి, గ్లాసు నోటపెట్టే ముందు యిది నత్రపుష్టమైన అమెరికా దాతల కర్మం అని జపంచమని వాళ్ళు నిర్బంధించారట.)

కరువు నివారణ కార్యక్రమాల్ని యీ దాతల కప్పగించి ముఖ్యమంత్రి శ్రీ సాహేతన ఎన్నికల వ్యవహారంలో మునిగిపోయారు.

ఆయన మహేంద్ర అండ్ మహేంద్ర కంపెనీ నుంచి ఎన్నికల ప్రచారం కోసం అప్పుడే రెండువందల జీపులను అద్దెకిచ్చారు. కలకత్తాలో అమెరికా అధికారికి రెకటి రెండు వారాల్లో యీ అద్దెకు వెళ్ళడంలో విశేషం చేకిపోలేదనుకుంటున్నాను.

ఉత్తరప్రదేశ్‌లోనూ కరువు పరిస్థితి తాండవిస్తూనేవుంది. అక్కడ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షత్వానికి ఎదే తంయ. శ్రీ సి. వి. గుప్తా జన్మదినోత్సవ కానుకలు వసూలు చేసుకోవడంలో ఒక్క క్షణం తీరికలేకుండా వుంది.

గుంటూరులో :

కాంగ్రెస్ కౌన్సిలర్ చే శ్మశానాల ఆక్రమణ

సర్వే జరపడానికి వెళ్లిన టౌన్ ప్లానింగ్ సర్వేయర్‌ను బెదిరిస్తున్న ఉదంతం

(విశాలాంధ్ర విలేకరి)

గుంటూరు, నవంబరు 26

గుంటూరు పట్టణంలో కాంగ్రెస్ నాయకులు శ్మశానాల ఆక్రమణకు నైతం పాల్పడ్డ ఉదంతం ఒకటి ఇటీవల బయటపడింది. ఈ శ్మశానం సర్వేచేయడానికి వచ్చిన ఉద్యోగిని బెదిరించడానికి కూడా ఒక కాంగ్రెస్ మున్సిపల్ కౌన్సిలర్ పూనుకొన్నట్లు తెలుస్తున్నది.

నగరంలోని శ్మశానాలు అన్యాక్రాంతం కాకుండా, కలుషితం కాకుండా వాటికి కంచెవేసి కట్టువిట్టం చేయాలని పురపాలక సంఘం నిర్ణయించింది.

ఈ నిర్ణయానుసారం పాతగుంటూరు శ్మశానానికి హద్దులు నిర్ణయించి, రాళ్ళు పాతించాలని టౌను ప్లానింగ్ సర్వేయర్ వెళ్లిన సందర్భంలో ఈ శ్మశానంలోని కొంతభాగం ఇటుకల వ్యాపారస్థులు ఆక్రమించుకొన్నారనే విషయం బయటపడింది. వీరు ఈ శ్మశానంలో ఇటుకల అమ్మకం వ్యాపారం సాగిస్తున్నారు.

కాంగ్రెస్ కౌన్సిలర్ ఆక్రమణ

ఈ ఆక్రమణ వారుల్లో స్థానిక కాంగ్రెస్ మున్సిపల్ కౌన్సిలర్ శ్రీ కొంతా వెంకటేశ్వరరెడ్డి ఒకరు. ఈయన ప్రస్తుతం ముఖ్యమంత్రి వర్గీయుడుగా ఇక్కడ చలామణీఅవుతున్నారు. టౌనుప్లానింగ్ సర్వేయర్ ఈ శ్మశాన స్థలాన్ని సర్వేచేయడానికిపూనుకోగా తన ఆక్రమణ క్రింద గల స్థలం తోలిక పోవడమే, తనమాట వినకపోతే బదిలీ చేయించగలనని ఆయన ఆ సర్వేయరును బెదిరిస్తున్నట్లు తెలుస్తోంది.

మాజీ రాష్ట్రపతి శ్రీ. వి. వి. గిరి రాజేంద్ర ప్రసాద్ జన్మదినోత్సవం డిసెంబరు 3 న ఢిల్లీలో జరపబడుతున్నది. ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ ఈ ఉత్సవాన్ని ప్రారంభిస్తారు.

వేతనసంఘ సిఫార్సుల అమలుపై ప్రభుత్వ ఉత్తర్వు

ఇంజనీరింగ్ పరిశ్రమలో

న్యూఢిల్లీ, నవంబరు 25.

వేతనాల సంఘం సిఫార్సుచేసిన ప్రకారం దేశంలోని ఇంజనీరింగ్ పరిశ్రమకు చెందిన వారికి, దానిని అమలు పరచమని ఇంజనీరింగ్ అసోసియేషన్ ఆల్ ఇండియాను ఈ అసోసియేషన్ సభ్యు సంస్థలను ఆదేశించినట్లు కార్మిక మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రాం శుక్రవారం రాజ్యసభలో చెప్పారు.

దానిని వెంటనే అమలులో పెట్టమని తనుకూడా వారిని కోరినట్లు తెలిపారు.

వేతనాల సంఘం సిఫార్సుచేసిన తాత్కాలిక భృతిని ఇంజనీరింగు పరిశ్రమలో అమలుపరచుట లేదని శ్రీ నిరేన్ ఘోష్, శ్రీ డి. సేనగుప్తాల విమర్శకు సమాధానంగా మంత్రి పై సమాధాన మిచ్చారు.

వేతనసంఘ సిఫార్సులను దట్టబద్దం చేయాలని శ్రీడి. సేనగుప్తా డిమాండ్ చేశారు. వేతనసంఘ సిఫార్సులను దట్టబద్దము తప్పనిసరి చేసినదో వేతనసంఘం అవసరమే పుండదని శ్రీ జగ్‌జీవన్‌రామ్ అన్నారు. సిఫార్సులను తప్పనిసరిగా అమలుపరచమని ట్రిబ్యునల్స్‌కు సంబంధం జరుగుతుందని అన్నారు.

వేతన సంఘ నిర్ణయం కేవలం యజమానుల కార్మికుల ప్రతినిధుల పరస్పర అవగాహనను బట్టి వుంటుందనీ, ఒక నిర్ణయం జరిగిన అనంతరం దానిని అమలు పరచమని ప్రభుత్వం పరిశ్రమలను కోరుకూడదని మంత్రి అన్నారు.

డిప్యూటీ మంత్రి శ్రీ షానవాజ్ ఖాన్, శ్రీ నిరేన్ ఘోష్‌లు సమాధానమిస్తూ వేతన సంఘ సిఫార్సులను రాష్ట్ర ప్రభుత్వాలర్యాలా అమలు పరచాలనీ, కనుక కొంతఆలస్యమవుతుందనీ దీనిని చట్టరిత్యా అమలు పరచాలనిప్రభుత్వం యోచించటం లేదని అయన అన్నారు.

హిందీభాష ఉమ్మడి భాషగా వుండాలి

న్యూఢిల్లీలో బాగ్లా ప్రసంగం

న్యూఢిల్లీ, నవంబరు 28

ఇంగ్లీషు భాషస్థానే, హిందీని సంపాన భాషగా, పుండాలంటే హిందీభాష దేశంలోని అన్ని ప్రాంతీయ భాషలను ప్రాతినిధ్యం వహించే ఒక ఉమ్మడి భాషగా పుండాలని, విదేశాంగ వ్యవహారాల మంత్రి శ్రీ బాగ్లా నే దీక్షదన్నారు.

ఆధునిక భారతీయ భాషలను అభివృద్ధిని త్వరితగతిని సాగింపవలసినదని, విద్యా మంత్రిత్వశాఖ ఆధ్వర్యాన నడుస్తున్న భారతీయ భాషాసమితి ప్రథమ సమావేశాన్ని ప్రారంభిస్తూ అలా చేసినప్పుడే, హిందీ భాష క్రిందనే అన్ని ప్రాంతాలను అంగీకృతంగా పుండగలదని అన్నారు.

కాకినాడ చుట్టుల కార్మికుల వేతనాలు పెరుగుదల

[విశాలాంధ్ర విలేకరి]

కాకినాడ, నవంబరు 26

కాకినాడ చుట్టుల కార్మికుల సంఘ ప్రతినిధులు యజమానులతో జరిగిన సంప్రదింపుల పర్యవసానంగా, 100 చుట్టల మామూలు రేటును మూడు పైసలు పెంచడానికి యజమానులు అంగీకరించారు.

బొకారోకు బదులు పలు మధ్యరకం ఉక్కు ఫ్యాక్టరీలు

ప్రధానికి సేలంఉక్కుఫ్యాక్టరీ అఖిలపక్ష కమిటీ సూచన

న్యూఢిల్లీ, నవంబరు 26

కొన్ని వందలకోట్లు పెట్టి బొకారోవద్ద ఒకే పెద్ద ఉక్కుఫ్యాక్టరీని నిర్మించే బదులు దేశంలోని వివిధ ప్రాంతాలలో పలు మధ్యరకం ఉక్కుఫ్యాక్టరీలను నెలకొల్పాలని, శ్రీమతి ఇందిరాగాంధికి, 'సేలం ఉక్కుఫ్యాక్టరీ అఖిలపక్షకమిటీ ఆంధ్రజేసిన మెమొరాండంలో బూరాజు కోరింది.

సేలం ఉక్కుఫ్యాక్టరీ అఖిలపక్షకమిటీ యీరోజు ఉదయం ప్రధానిని కలుసుకొని ఈ మెమొరాండాన్ని అందజేసింది.

నల్గొండ ప్రజాశాకలో ఉక్కు పరిశ్రమను పునర్వ్యవస్థీకరించి, విశాఖ, బోగ్సేలతో పాటు సేలంలో కూడా ఉక్కుఫ్యాక్టరీ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం ప్రణాళిక సంఘం నిర్ణయం తీసుకోవాలని కమిటీ కోరింది.

మిగతా రెండు ఫ్యాక్టరీల విషయంలో నిర్ణయంచేయటం ఆలస్యమైనందున, సేలం ఫ్యాక్టరీ నిర్మాణ

బెల్లంపల్లిలో పెద్దఎత్తున గని కార్మికుల సస్పెన్షన్

నిరసనగా నిరాహారదీక్షకు యూనియన్ నిర్ణయం

కొత్తగూడెం, నవంబరు 24

సింగరేణి బొగ్గుగనుల కంపెనీకి చెందిన బెల్లంపల్లి గనులలో కార్మికులను, ముఖ్యంగా శాంతిఖనిలోని బొగ్గు తవ్వకం పని వారినీ, యూనియన్ కార్యకర్తలను పెద్ద ఎత్తున పనినుండి సస్పెండు చేస్తున్నారనీ, వీరిసస్పెన్షన్ ఉత్తర్వులు రద్దుచేసి వారికి పూర్తి వేతనాలు చెల్లించకపోతే 25 వ తేదినుండి నిరాహారదీక్ష సాగించ వలసివస్తుందని సింగరేణిగని కార్మికులు యూనియన్ నేడు హెచ్చరించింది.

యూనియన్ విడుదల చేసిన ప్రకటనలో ఇలా వుంది:

సింగరేణి బొగ్గుగని కంపెనీకి చెందిన బెల్లంపల్లి ప్రాంతంలో, ముఖ్యంగా శాంతి ఖనిలో బొగ్గుతవ్వకం పనివారిని యూనియన్ కార్యకర్తలను మేనేజిమెంటు పెద్ద ఎత్తున సస్పెండు చేస్తున్నందువల్ల తీవ్ర పరిస్థితి ఏర్పడింది.

యూనియన్ అధ్యక్షుడు డా॥ రాజబహద్దూర్ చెప్పినట్లుగా, శాంతిఖని మేనేజరు శ్రీ వాకాడేకార్మికులపై కక్ష వహిస్తున్నారు స్వభావరీత్యా అయన మేనేజరు పనికి తగినవారు కాదు. కంపెనీ ఆయన్ను వదిలించుకోవడం మంచిది.

గనిప్రాంతంలో వాతావరణం కలుషితం కావడానికి అయనే ప్రధాన కారణభూతుడు.

కార్మికులను కక్షతో సస్పెండు చేసే శ్రీ వాకాడే చర్యలకు వ్యతిరేకంగా యూనియన్ గత సంవత్సరం నుండి ఆందోళన చేస్తూవచ్చింది.

గత ఒక్క సంవత్సరంలో ఆయన మా యూనియన్ ఆఫీసుబేరర్ కార్యదర్శిని అయిదవ దఫాలు, గత 14 నెలలో కార్యవర్గసభ్యుడైన బాణయ్యనూ మూడు దఫాలు సస్పెండ్ చేశాడు. 65 ఆగస్టునుండి నేటి వరకూ ఆయన చేసిన సస్పెన్షన్లు 72 వరకు వున్నాయి.

ఈ గనిలో 1965 నవంబరు 1 నుండి నేటివరకు అయిదు ఘోరమైన ప్రమాదాలు జరిగాయంటే ఈ మేనేజరు సామర్థ్యం ఏపాటిదో ఊహించవచ్చు. ఈ ప్రమాదాల్లో ఆరుమంది కార్మికులు చనిపోయారు. పది మంది గాయపడ్డారు.

దాగా నిర్వహింపబడుతున్న సింగరేణి బొగ్గు గనుల విషయంలో ఈ మేనేజరు ప్రమాదాలకు పెట్టిన పేరుగా తయారయ్యాడు.

ఈ పరిస్థితిని యూనియన్ ఇక ఏమాత్రం సహించే చేస్తేతిరో లేదు.

కార్మికులపై జారీచేయబడిన సస్పెన్షన్ ఉత్తర్వులను కంపెనీ రద్దుచేసి, వారికి పూర్తివేతనాలు చెల్లించాలి; శాంతిఖని మేనేజరుపై విచారణ జరిపి ఆయన్ను పనినుండి తొలగించాలి.

ఈ విషయంలో కార్మికులకు న్యాయం కలుకజేయాలని కోరుతూ నవంబరు 25 నుండి నిరాహారదీక్ష ప్రారంభించాలని యూనియన్ నిర్ణయించింది.

తణుకు పంచదార, నూలు మిల్లుల్లో సమ్మె నోటీసు

అసిస్టెంటు లేబరు కమిషనరు చేరాజీ సంప్రతింపులు ప్రారంభం

హైదరాబాద్, నవంబరు 25

తణుకులోని ఆంధ్ర షుగర్ కంపెనీకి అక్కమాంబా పెకోస్టయిల్ కంపెనీకి చెందిన కార్మికులు కంపెనీల మేనేజిమెంటుకు అందచేసిన సమ్మె నోటీసుపై నేడు ప్రాంతీయ అసిస్టెంటు లేబర్ కమిషనర్ రాజీ సంప్రతింపులు ప్రారంభించారు.

తమకోర్కెలను మేనేజిమెంట్లు అంగీకరించకపోతే డిసెంబరు 1 నుండి సమ్మె ప్రారంభిస్తామని రెండు ఫ్యాక్టరీలలోని యూనియన్లు లోగడ నోటీసు అందచేశాయి.

యూనియన్ల అధ్యక్షుడు శ్రీ భావనారాయణ సమ్మె నోటీసులలో పేర్కొన్న వివరాలివి:

ఆంధ్ర షుగర్ కంపెనీ మేనేజిమెంటు బోనస్, ఇంక్రిమెంట్లు అదనపు కరువుభత్యం కొంతమంది కార్మికులకు ఇస్తూ కొంతమందికి ఇవ్వడానికి నిరాకరించడంద్వారా కార్మికుల మధ్య వివక్ష చూపుతున్నారు. మిల్లులోని రెండు యూనియన్లలో దేన్ని అధిక సంఖ్యాక కార్మికులు బలపరుస్తున్నారో దర్యాప్తు చేయడానికి వచ్చిన లేబర్ ఆఫీసరుపైన, ఇంస్పెక్టింగ్ అసిస్టెంటుపైన మేనేజిమెంటుప్రోత్సహంతో కొందరు రాళ్ళు విసిరి వారిని బెదరగొట్టారు. వారుదిగిన ట్రావెలర్స్ బంగళా విద్యుచ్ఛక్తి తీగలను ఈ దుండగులు త్రెంపివేశారు.

ఈ విషయాలన్నీ రాష్ట్ర ప్రభుత్వానికి తెలియచేయబడ్డాయనీ ప్రభుత్వం మేనేజిమెంటుపై తీవ్ర చర్యతీసుకోవాలనీ శ్రీ భావనారాయణ విజ్ఞప్తి చేశారు.

రిట్రెంచ్ మెంటు —

పెకోస్టయిల్ మిల్లులో 420 మంది కార్మికులను మేనేజిమెంటు రిట్రెంచిచేసింది. అదేవిధంగా పందదార ఫ్యాక్టరీలోని ఇద్దరు కార్మికులను తొలగించింది. వీరందరినీ తిరిగి పనిలో నియమించాలనీ, కరువుభత్యం పెంచాలనీ, ప్రవర్తన నిబంధనావళి మేనేజిమెంటు పాటించాలని గ్రాట్యుటీని చెల్లించాలనీ, ఇండస్ట్రియల్ ట్రిబ్యునల్ అవార్డు ప్రకారం శ్రీ యం. సుందరరావును తిరిగి పనిలోనికి తీసుకొని ఆయనకుజరిగినకాలానికి జీతభత్యాలు చెల్లించాలనీ, పని నుండి తొలగింపబడిన 21 మంది పనివారిని కూడా తిరిగి పనిలోనికి చేర్చుకోవాలని కార్మికులు కోరుతున్నారు.

కార్మికుల భార్యలు సుమారు 250 నుండి 750 మంది కార్మికుల సమ్మెకాలంలో సత్యాగ్రహంచేసి అర్జెటు కావడానికి సిద్ధంగా వున్నారు.

పార్లమెంటు ప్రారంభ సమావేశంలో ప్రసంగిస్తూ యిలా అన్నారని కైరోవర్గాల ద్వారా తెలుస్తున్నది.

జకార్తాలో టాంకుదళాల మోహరింపు

కమ్యూనిస్టులపై తిరిగి పెద్దదాడికి సన్నాహం

జకార్తా, నవంబరు 25

జకార్తా ఉత్తర శివార్లలో కమ్యూనిస్టు ప్రాబల్యంగల ప్రాంతాలని చెప్పబడుతున్నప్రదేశాలన్నింటా సుహార్తో సైనిక ముఠా టాంకు దళాలతో సర్వసన్నద్ధంగా మోహరించింది.

గత అక్టోబరు విప్లవ తిరుగుబాటు అనంతరం ఈ ఏడాది పొడవునా కమ్యూనిస్టుల ఏరివేతకంటూ సాయుధ సైనిక బలగాలు ఇండోనీషియాలో ప్రతిఇల్లూ గాలిస్తున్నాయి.

కమ్యూనిస్టుల ఏరివేత పేరుతో ప్రజలపై సుహార్తోముఠా తిరిగి కొత్తగా అత్యాచారాలు ప్రారంభించడంలో భాగంగానే ఉత్తరశివార్ల చుట్టు టాంకుదళాలను మోహరించినట్లు చెప్పబడుతున్నది.

ఒకప్పుడు కమ్యూనిస్టు సానుభూతిపరుల కేంద్రంగా చెప్పబడిన గ్రోగోల్ ప్రాంతాన్నంతా ఈ టాంకు దళాలు చుట్టుముట్టి వున్నాయి.

కొద్దిరోజుల్లోనే కమ్యూనిస్టుపార్టీ మాజీ సభ్యులపై, సానుభూతిపరులపై భారీఎత్తున దాడులు కొనసాగుతాయని జకార్తా డివిజన్ కమాండ్ అధికారి బ్రిగేడియర్ జనరల్ టోవోనో నేడిక్కడ ప్రకటించారు.

మాస్కోనుండి జార్జిబ్రౌన్ తిరుగు ప్రయాణం

మాస్కో, నవంబరు 25

బ్రిటన్ విదేశాంగ మంత్రి జార్జి బ్రౌన్ రెండురోజులపాటు ఇక్కడ సోవియట్ ప్రధాని కొసిగిన్, విదేశాంగ మంత్రి గ్రోమికోలతో సంభాషణలు జరిపిన అనంతరం నేడిక్కడనుండి లండన్ బయలుదేరి వెళ్ళారు. విమానాశ్రయంలో గ్రోమికో ఆయనకు వీడ్కోలు యిచ్చారు.

జార్జిబ్రౌన్ స్వదేశం బయలుదేరి వెళ్ళేముందు వచ్చిన విలేకరులతో మాట్లాడుతూ తన మాస్కో పర్యటన అత్యంత ప్రయోజనకరమైనదన్నారు. తాను సోవియట్ నాయకులతో పరస్పరములనిర్మొహమాటంగాఅన్నాయన్నారు.

ఉభయ దేశాల విదేశాంగ మంత్రులు సమావేశంలో జరిగిన సంభాషణల్లో, బ్రిటన్ వియత్నాం యుద్ధం అంతం కావడానికి సంప్రతింపులు జరపవలసి అమెరికాలో మాత్రమే సంప్రతింపులు జరపాలనీ, ఆ సంప్రతింపులు మాస్కోలో కాదనీ సోవియట్ విదేశాంగ మంత్రి బ్రిటిష్ విదేశాంగ మంత్రికి స్పష్టం చేసినట్లు అభిజ్ఞవర్గాలవారు చెప్పారు.

మైసూర్ ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం ఓటమి

బెంగుళూరు, నవంబరు 25

ప్రతిపక్షాలు మైసూరు ప్రభుత్వంపై ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానంపై 7 గంటల పాటు ఉద్రిక్తంగా చర్చ జరిగిన అనంతరం ఈరోజు సాయంత్రం 123 - 33 ఓట్లతో ప్రభుత్వం ఈ విశ్వాసరాహిత్య తీర్మానాన్ని తిరస్కరించింది.

ప్రతిపక్ష నాయకుడైన శ్రీ యస్. శివప్ప ఈ తీర్మానాన్ని ప్రారంభించారు.

ఈ చర్చలో ఒకరిపై ఒకరు సవాళ్లు చేశారు. కోపావేశాలు ప్రదర్శించారు. గత నాలుగు సంవత్సరాల తొమ్మిది మాసాల ప్రభుత్వ పరిపాలనను ప్రతిపక్షాలు తీవ్రంగా విమర్శించాయి.

ముఖ్యమంత్రి నిజలింగప్ప అనారోగ్య కారణంవలన సభకు హాజరుకానందున ప్రతిపక్షాల ఆరోపణలను ఆయనకు మంత్రులు తిరస్కరించారు.

పరిపాలనా సంస్కరణల కమిషన్ సిఫారసుల అమలుకు ప్రభుత్వ వెనుకంజ

కమిషన్ ప్రతిపాదనలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిశీలించాలని శ్రీచావన్ ప్రకటన

న్యూఢిల్లీ, నవంబరు 26

పరిపాలనా సంస్కరణలకమిషన్ సూచించినట్లు, అధికారంలో ఉన్న వారిపై ప్రజల ఫిర్యాదులు విని, వాటిని పరిష్కరించడానికి కేంద్రంలో "లోక్‌పాల్", రాష్ట్రాలలో "లోకాయుక్తాల"ను వెంటనే ప్రభుత్వం ఏర్పాటు చేయజాలదని హోంమంత్రి శ్రీ చావన్ నిన్న లోక్‌సభలో ప్రకటించారు.

సంస్కరణల కమిషన్ చేసిన ప్రతిపాదనను జాగ్రత్తగా పరిశీలించవలసిన అవసరం వున్నదని, అధికారంలో వున్నవారిపై వచ్చే ఫిర్యాదులు విచారించే వ్యవస్థ ఏర్పాటుకు ప్రత్యేక చట్టం అవసరమవుతుందని చావన్ అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రతించి, ఈ విషయమై సాధ్యమయినంత త్వరలో ప్రభుత్వం ఒక నిర్ణయం చేస్తుందని చావన్ చెప్పారు.

శ్రీ చావన్ హనుమంతయ్యా, సంస్కరణల కమిషన్ సిఫారసులను పూర్తిగా వెంటనే అమలు పర్చాలన్న తన తీర్మానాన్ని ఉప సంహరించుకుంటున్నానని శ్రీ యస్. సింగ్ (కాంగ్రెస్) ప్రకటించారు.

తనతీర్మానాన్ని అత్యధికులుబలపర్చారనీ, చావన్‌కూడా వ్యతిరేకించలేదనీ శ్రీ సింగ్ అన్నారు.

కమిషన్ సిఫారసులను పరిశీలించడానికి వీలుగా చావన్‌కు వ్యవధి యివ్వటానికి అంగీకరిస్తున్నానని అన్నారు.

కమిషన్ ప్రతిపాదనను పరిశీలించడానికి రాష్ట్ర ప్రభుత్వాలకు ఎంతకాలం పడుతుందో? తనకు తెలియదనీ, అందువల్ల వ్యవధి విషయంలో నిర్దిష్టమైన హామీని యివ్వలేనని చావన్ చెప్పారు.

ప్రస్తుతంవున్న ఇబ్బందుల వివరణ దైర్ఘ్యరేటును, కమిషన్ సూచించిన వ్యవస్థలో భాగంచేసే ప్రసక్తి లేదని మంత్రి అన్నారు.

వచ్చేనెల 2 నుండి రాష్ట్ర కాంగ్రెస్ అభ్యర్థుల జాబితా పరిశీలన

హైదరాబాద్, నవంబరు 26

ఆంధ్రరాష్ట్ర శాసనసభకు పార్లమెంటుకు పోటీచేసే కాంగ్రెస్ అభ్యర్థుల జాబితాలను డిసెంబరు 2 నుండి కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల సంఘం పరిశీలిస్తుందని, కాంగ్రెస్ అధ్యక్షుడు కామరాజ్ నేడిక్కడ చెప్పారు.

ఢిల్లీనుండి వచ్చారు వెడుతూ ఆయన బేగంపేట విమానాశ్రయంలో కొద్దిసేపు ఆగారు. ఎ. ఐ. సి. సి. పరిశీలకుడుగా ఆంధ్రప్రదేశ్ ఎన్నికల కమిటీకి హాజరయిన, శ్రీ డి. ఆర్. చావన్ యిచ్చిన నివేదికను తానింకా పరిశీలించలేదని ఆయన చెప్పారు.

కామరాజ్ డిసెంబరు 1 న ఢిల్లీ వెళతారు.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి, శ్రీ పి. వి. జి రాజు, డా॥ లక్ష్మీనరసయ్య, శ్రీ అప్పారావు, శ్రీ తిమ్మారెడ్డి ఆయనను కలుసుకొన్నారు.

బల్గేరియా విమాన ప్రమాదంలో రాయబారి మృతి

తూర్పుబెర్లిన్, నవంబరు 26

నిన్నరాత్రి జెకోస్లావేకియాలో కూలిపోయిన బల్గేరియా విమాన ప్రమాదంలో మరణించిన వారిలో తూర్పుజర్మనీలోని బల్గేరియా రాయబారి ఇవాన్ బాల్చేవరోవ్ నైతం ఉన్నారని తూర్పుజర్మనీ వార్తాసంస్థ ప్రకటించింది.

గతరాత్రి బల్గేరియా రవాణా విమానం ఒకటి విమానాశ్రయం నుండి బయలుదేరిన కొద్ది సేపటిలోనే ప్రాటిస్లా సమీపంలోని ఒక కొండకు గుద్దుకొని కూలిపోయిన ఫలితంగా ఆ విమానంలో ప్రయాణిస్తున్న 84 మంది మరణించిన విషయం పారసులకు విదితమే.

మరణించిన వారిలో 76 మంది ప్రయాణీకులు వీరిలో బ్రిటన్, జర్మనీ, తదితర దేశాలకు చెందినవారు వున్నారు. నలుగురు సభ్యులుగల హంగరీ ప్రతినిధి వర్గం కూడా మృతి చెందినవారిలో ఉన్నారు.

ఈ విమానం బుడాపెస్టు, ప్రేగ్‌ల మీదుగా సోఫియానుండి తూర్పు బెర్లిన్‌కు ప్రయాణించేది.

ఈ విమానంలో ఉన్న రెండు అణు ధార్మిక ఐసోటోపులు ఇంకా దొరకలేదు. వీటికోసం గాలింపు జరుగుతూనే వున్నది.

వాతావరణం పరిస్థితి ప్రతికూలంగావుండి, దట్టంగా మంచు పడుతున్న కారణంగా విమానం ఎత్తుకుఎగురలేకపోయింది. ప్రమాదానికి ముందు ఫ్యాక్టరీ గొట్టాలను కొద్దిగా తప్పించుకొంటూ పోయి కొండను ఢీకొని ముక్కచెక్కలైంది.

హైదరాబాద్‌లో ఫిరంగిదళం నాల్గవ సమ్మేళనం

జనరల్ కుమారమంగళం ప్రారంభోత్సవం

హైదరాబాద్, నవంబరు 26

31 సంవత్సరాల క్రితం ఏర్పడిన భారత ఫిరంగి దళం పునస్సమ్మేళనం ఉత్సవాలను కిక్కడ గోల్కొండకోటలో నేడు సర్వసేనాని జనరల్ కుమారమంగళం ప్రారంభించారు.

గత సమ్మేళనం జరిగిన తరువాతిఇప్పటి కలుసుకొనేలోగా రెండు మహాయుద్ధాలు తాము పోరాట రంగంలో ప్రవేశించామనీ, రెండు సార్లు విజయం పొందామనీ అన్నారు. నూతన ఆయుధాలను వినియోగించడంలో కొత్తగా ఏర్పడిన విధానాలు బాగా పోరాడినవనీ అన్నారు.

ఈదేశంలో తయారవుతున్న ఫిరంగులను వినియోగించడం జరుగుతున్నదనీ, భారత ఫిరంగిదళాన్ని ప్రస్తుతం నూతన ఆయుధాలతో సమాయత్తం చేస్తున్నామని అన్నారు. భారత ఫిరంగిదళం ప్రస్తుతం స్వయంపోషకంగా ఉన్నదని అన్నారు.

400 అడుగుల ఎత్తునవున్న కొండపై నిర్మించబడిన గోల్కొండకోట ఎదుగా ఈ ఉత్సవాలు, విన్యాసాలు జరిగాయి.

ఈ సందర్భంలో జరిగిన సైనిక విన్యాసానికి కల్నల్ ఆర్. ఎన్. వోహయను అధ్వర్యం వహించారు. ఈ విన్యాసంలో 600 మంది సైనికులు, 21 మంది జూనియర్ కమిషన్డు ఆఫీసర్లు, 12 మంది ఆఫీసర్లు పాల్గొన్నారు.

రేవు వ్యాయామపోటీలు, ఉత్సవాల ఉపసంహరణ, బొరంగజేబు కాలంలో గోల్కొండ కోటను 1687 లో ముట్టడించినవాటి దృశ్యాలు ప్రదర్శిస్తారు.

ప్రాంతీయేతర హిందీ రచయితలకు బహుమతులు

న్యూఢిల్లీ, నవంబర్ 26

హిందీయేతర ప్రాంతాల రచయితలు రచించిన హిందీ గ్రంథాలు కొన్నింటికి ప్రధాని శ్రీమతి గాంధి నేడు విజ్ఞానభవనంలో బహుమతులు పంపారు. బహుమతి గ్రహీతలలో ఆంధ్ర రచయితలు శ్రీయుతులు అరిగెపూడి రమేశ్ చౌదరి, వాలశెట్టిరెడ్డిలూడా వున్నారు. శ్రీ చౌదరి రచించిన 'నాంత్ గాంత్' అనే రచనకు, శ్రీ రెడ్డి రచించిన 'తెలుగికి రాహా' అనే రచనకు యీ బహుమతులు లభించాయి.

శ్రీ మోహన్ రాకేశ్ రచన 'అంధేరే బంద్ కమ్రే,' శ్రీ బలూరాసింగ్ రచన 'ఉజాలేకే ఉధూర్' మిస్ నిర్మలాదేశ్ పాండ్ రచన 'బింగ్‌లింగ్', శ్రీ గోవింద్ షెనాయి రచన 'మినిక్ సాహెబ్‌చాంద్' శ్రీ నిర్మల్ హర్బాల్ రచన "మహాదాన్" శ్రీ డి. వి. పట్టాయక్ రచన మేఘ్రాంగ్. శ్రీ వంద్రకాంత రచన 'రేవమో గుడియా'ని శ్రీ కేశవరావ్ దుర్గావాకర్ రచన 'ఘాటావాన్'కు బహుమతులు పదిహేడేసి వందల రూపాయల బహుమతులు లభించాయి.

కేంద్ర విద్యామంత్రిత్వశాఖ యీ గ్రంథాలను ఎన్నికచేసింది.

ఆంధ్రషుగర్ కంపెనీ రిట్ పిటీషన్

హైకోర్టులో చెరకు రైతుల సంఘం ఆక్షేపణ

హైదరాబాద్, నవంబరు 22

తణుకు పందదార ఫ్యాక్టరీ మేనేజిమెంటు 1958-59, 1959-60 సంవత్సరాలకు చెరకు ఉత్పత్తిదారులకు చెల్లించ వలసిన అదనపు ధర విషయంలో చెరకు ఉత్పత్తిదారుల అదనపుధర నిర్ణాయక అధికారిచేసిన నిర్ణయాన్ని రద్దు చేయవలసిందిగా మేనేజిమెంటు ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో దాఖలు చేసిన రిట్‌పిటిషన్‌కు అభ్యంతరం తెలియజేస్తూ ఫ్యాక్టరీచెరకువుత్పత్తిదారుల సంఘం నేడు హైకోర్టులో అర్జీ దాఖలు చేసింది.

తణుకు 1958-59వ సం॥ 1-59 దాన్యపున, 1959-60వ సం॥ 91 దాన్యపున మేనేజిమెంటు చెరకు రైతులకు అదనంగా చెల్లించవలసివున్నది. ఇందుమూలంగా, మొత్తం చెరకు రైతు లందరికి కలిసి 6 లక్షల 40 వేల రూపాయలు అదనంగా చెల్లించవలసివస్తుంది.

ఇదేవిధంగా కిర్లంపూడి సామర్లకోట పందదార మిల్లుల విషయంలో ఆయా ఫ్యాక్టరీలకు చెందిన చెరకు ఉత్పత్తి దారుల సంఘం తరపున శ్రీ కొండలరావు శ్రీ వెన్న సూర్యారావు ఇటువంటి అర్జీనే హైకోర్టులో దాఖలు చేశారు.

ఆంధ్రలో పోలింగ్ కార్యక్రమం

హైదరాబాద్, నవంబరు 25

ఆంధ్రలో పోలింగ్ మూడు రోజులుంటే ఫిబ్రవరి 22,24,26 తేదీలలో జరుగుతుంది. ధర్మాదాయం పార్లమెంటు నియోజక వర్గాల తప్ప మిగతా ప్రతి పార్లమెంటు నియోజక వర్గంలోని అన్ని ప్రాంతాలలోనూ ఒకేరోజు పోలింగ్ పూర్తి అవుతుంది. రాష్ట్రంలో మొత్తం 41 పార్లమెంటు నియోజక వర్గాలు, 237 శాసనసభ నియోజక వర్గాలు వున్నాయి.

శాసనసభ నియోజక వర్గాల విషయంలో 22వ 107లోనూ, 24వ 59లోనూ, 26వ 122 నియోజక వర్గాలలోను పోలింగ్ జరుగుతుంది.

బి. ఎ., బి. యస్. సి. పరీక్షల దరఖాస్తులు

వాల్తేరు, నవంబరు 25

1967 మార్చిలో ఆంధ్ర విశ్వవిద్యాలయం నిర్వహించే బి. ఎ. బి. ఎస్.సి. డిగ్రీపరీక్షలకు (కొత్త, రివైజ్డ్ రెగ్యులేషన్స్) కూర్చోనున్న విద్యార్థులు పరీక్షఫీజుతోపాటు తమ దరఖాస్తు ఫారాలు జనవరి 5 లో గాకుండా డిసెంబరు 15 లోగా రిజిస్ట్రారుకు చేరేలా పంపాలని విశ్వవిద్యాలయం ప్రకటించింది.

ప్రైవేటు విద్యార్థులు పరీక్ష దరఖాస్తులతో విశ్వవిద్యాలయం వారికి ట్రాన్స్ తెప్పించుకోవచ్చు. కళాశాలలో చదివే విద్యార్థుల దరఖాస్తు ఫారాలు ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్‌కు పంపబడ్డాయి.

[illegible] బి. నాగేశ్వరరావు ఎస్. రసూల్, టి. రంగారెడ్డి.

పంచాయితీ సభ్యుల శిక్షణ

తాళ్ళపాక, నవంబరు 22

సమాజవికాస పథకాలు అమలు జరిపే విషయంలో కార్యకర్తలే పంచాయితీ సమితి చెందిన 80 మంది పంచాయితీ సభ్యులకు శిక్షణ ఇవ్వబడింది. పంచాయితీ శిక్షణ కేంద్రం ప్రిన్సిపాల్ శ్రీ బి. నరసింగరావు ఈ కేంద్రాన్ని నిర్వహించారు.

ఢిల్లీ ప్రభుత్వ ధనాన్ని అపారంగా స్వాహా చేస్తున్న ఉన్నతాధికార్లు : పబ్లిక్ అకౌంట్స్ కమిటీ నివేదిక వెల్లడి

న్యూఢిల్లీ, నవంబరు 25

ఢిల్లీ పరిపాలనా వ్యవస్థలో ప్రభుత్వ ధనాన్ని అధికారులు స్వాహా చేయటం పెచ్చు పెరిగిపోయిందనీ, డబ్బును వాడటంలోను, బ్యాంక్‌నుండి తీసుకోవటంలోనూ పాటించ వలసిన నిబంధనలు గాలికి పోయాయని పబ్లిక్ అకౌంట్స్ కమిటీ తన 62వ నివేదికలో పేర్కొన్నది.

పరిస్థితి ఇప్పటికే చేయిదాటి పోయిందనీ, పరిస్థితిని చక్కదిద్దడానికి కేంద్ర ప్రభుత్వం తీవ్రచర్యలు తీసుకోవాలని, సూచించింది.

డబ్బు వాడకంలో పాటించవలసిన నిబంధనలను పాటించని అధికార్లపై తీవ్రచర్యలు తీసుకోవాలని కోరింది.

1964 డిసెంబరులో కలెక్టరు కార్యాలయంలోని కొందరు ఉద్యోగులు చెక్ పుస్తకం నుండి మూడు ఖాళీ చెక్కులను తస్కరించి వాటి సాయంతో రు 1.28 లక్షల ధనాన్ని బ్యాంక్‌నుంచి కాజేశారని కమిటీ బయట పెట్టింది.

సమసంబంధక శాఖలో 88,511 రూపాయల మేరకు దుర్వినియోగం జరిగిందని పేర్కొన్నది.

ఐ. టి. ఐ సంస్థల ప్రయోజనం

రాష్ట్ర కార్మికమంత్రి ప్రశంస

హైదరాబాద్, నవంబరు 25

ఐ. టి. ఐ. సంస్థలు (పారిశ్రామిక శిక్షణా సంస్థలు) రాష్ట్ర పారిశ్రామిక ప్రగతికి ఎనలేని తోడ్పాటునందిస్తున్నవి-అని రాష్ట్ర కార్మికమంత్రి శ్రీ వి. వి. సుబ్రమణ్యం నేడిక్కడ ఉపాధులకాఖ ఉద్యోగుల, ఐ.టి.ఐ.సంస్థప్రిన్సిపాళ్ళసభప్రారంభిస్తూ చెప్పారు

ఐ.టి.ఐ. సంస్థలు, మెట్రిక్యులేషన్‌లో పరీక్ష తప్పిన విద్యార్థుల్ని ప్రయోజనకరమైన పోషణలో తీర్చిదిద్దుతూ వారికి ఉపాధి కల్పిస్తున్నవి అని ఆయన అన్నారు.

రాష్ట్రంలో కొన్ని కేంద్ర పారిశ్రామిక సంస్థలు, తమకు అవసరమైన పనివారిని రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధి కల్పన కేంద్రాలనుంచి నాకు నేరుగా భర్తీ చేసుకుంటూవున్నవని ఆయన విమర్శించారు.

ప్రకటన గావించారు.

ఈ సమస్యపై తమ పదవులకు రాజీనామా లిచ్చిన ప్రతిపక్ష శాసనసభ్యులిని ఆయన అభినందించారు. నగర మున్సిపల్ కౌన్సిలర్లందరూ కూడా రాజీనామా లిచ్చి శాసనసభ్యులు చూపిన ఆదర్శాన్ని అనుసరిస్తారని ఆశిస్తున్నారు. ఇదేవిధంగా ఆదర్శ కార్యాల భరలు కూడా విపరీతంగా మండిపోతున్నాయి. దాన్యం నాలుగవ యీరాలబాబాలో, సస్యశ్యామలంగా వుండే యీ పరిసర ప్రదేశాలలో సుమారు బియ్యం 18 4.50 పైసలు. 4.75 పైసలు ధరకు అమ్ముడవుతున్నవి. వ్యవసాయ, కార్మికులు, పద్యతరగని ప్రజలు. బియ్యం కొనుక్కోలేక నానాబాధలు పడుతున్నారు.

సభలు-సమావేశాలు

21 వ తేదీన ఉదయం 10 గంటలకు నందిగామలో జాలూరా యువజన సమాజ కార్యవర్గం సమావేశము జరుగుతుంది. సభ్యులందరూ యిదే చోటేగా దాదాపు సమావేశములకు హాజరు కావలసినదిగా కార్యదర్శి శ్రీ సి. కోటేశ్వరరావు కోరుతున్నారు.

ప్రెస్ కార్మికుల నిరసన సమ్మె

బందరు ప్రెస్ కార్మికుల యూనియన్ తీర్మానం

బందరు, నవంబరు 25

జీవితావసర వస్తువుల ధరలు పెరుగుదల కారణంగా జీతాలను 25 శాతం పెంచవలసిందిగా కోరిన కోర్కెకు యజమానులు నాలుగు నెలలుగా నిర్లక్ష్యంగా వున్నందున నిరసనగా డిసెంబరు 2వ తేదీన ఒక రోజు 'నిరసన సమ్మె' జరపాలని బందరు ప్రెస్ వర్కర్సు యూనియన్ తీర్మానించింది.

యూనియన్ సర్వసభ్య సమావేశంమొన్న శ్రీ ఎన్.బి. రాఘవయ్య అధ్యక్షతనజరిగింది.

కార్యదర్శి శ్రీ బి. రంగదాసు 25% జీతం పెంపుదలను గురించి గత నాలుగు నెలల నుంచి జరిగిన ప్రయత్నాలను వివరించారు.

నవంబరు 11 న అకాల మరణం చెందిన మా జీ కార్యదర్శి శ్రీ కరక్కాయల సుబ్రహ్మణ్యం గారికి జోహారు లర్పిస్తూ, వారి కుటుంబానికి తమ గాఢ సంతాపాన్ని తెలియ చప్పుకూ తీర్మానించారు.

విజయవాడ 5 వ వార్డు యువజన కళాసమితి వార్షికోత్సవం

విజయవాడ, నవంబరు 23

విజయవాడ 5 వ వార్డు అల్లీనగర్ యువజన కళాసమితి వార్షికోత్సవం 20 వ తేదీన జరిగింది. నూరుమందికి పైగా యువకులు పాల్గొన్నారు. పట్టణ యువజనసంఘ అధ్యక్షులు శ్రీ ఎస్. రంగారావు జండా ప్రతిష్ఠాపన జేశారు.

తర్వాత అల్పాహారవిందు జరిగింది.

జాతీయ, అంతర్జాతీయ సమస్యలపై పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సభ్యులు శ్రీ కాయితాల కృష్ణమూర్తి, శ్రీ ఎస్. వెంకటేశ్వరరావులు మాట్లాడారు. ఈదిగువ తీర్మానాలు ఏకగ్రీవంగా ఆమోదింపబడినవి.

విశాఖపట్నం స్థాయికి ఆందోళనలో ప్రజా నాయకులపై బనాయించిన అక్రమ కేసులను రద్దు చేయాలి.

కృష్ణాజిల్లా యువజన సంఘ కార్యదర్శి శ్రీ కొల్లి నాగేశ్వరరావుపైన, విద్యార్థి నాయకులపైన పెట్టబడిన కేసులను రద్దుజేసి వెంటనే విడుదలజేయాలి.

చౌకడిపోలకు నూనెబియ్యం సప్లయి చేయించేదుకుగాను స్థానిక అధికారులతగు దర్యాప్తు వెంటనే తీసుకోవాలి.

ఆంధ్ర ప్రజలను మోసగించిన బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గం తక్షణం రాజీనామా జేయాలి.

ఈ క్రిందివారిని అధ్యక్ష కార్యదర్శులు కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకొనబడ్డారు.

శ్రీయుతులు మెరిరెడ్డి గురవారెడ్డి (అధ్యక్షులు), షేకు మహబూబ్ (కార్యదర్శి), షేకు పాషిక్ మస్తాన్ (కోశాధికారి), ఎం. కొండలరావు, పి. రామకోటి, ఎస్. జాంబ్ మియా, ఎస్.వలి, టి.టి.నాగ, నవంబరు 26

[illegible] బి. నాగేశ్వరరావు ఎస్. రసూల్, టి. రంగారెడ్డి.

మొగల్తూరు పంచాయితీ సమితి కొత్త అధ్యక్షుడు

నర్సాపురం, నవంబరు 26

పశ్చిమ గోదావరి జిల్లా నర్సాపురం తాలూకా మొగల్తూరు పంచాయితీ సమితి అధ్యక్షుడుగా వుండిన శ్రీ చేగొండి హరిరామజోగయ్య ఇటీవల జిల్లా పరిషత్ ఛైర్మన్‌గా ఎన్నుకోబడినందువల్ల పంచాయితీ సమితి అధ్యక్షపదవికి యీ నెల 25 తేదీన ఎన్నిక జరిగినది.

నర్సాపురం సబ్ కలెక్టరు అధ్యక్షతను జరిగిన సమితి సమావేశములో అధ్యక్షపదవికి శ్రీ చేగొండి సత్యనారాయణమూర్తి సమితి వైస్ ప్రెసిడెంటు శ్రీ అందే విశ్వయ ప్రతిపాదించగా శ్రీ రామవరపు బలపర్చారు. వేరే అభ్యర్థిత్వం లేనందువల్ల శ్రీ సత్యనారాయణమూర్తి ఏకగ్రీవముగా అధ్యక్షులుగా ఎన్నుకోబడినట్లుగా బ్లీచింగ్ ఆఫీసరు వారు ప్రకటించారు.

సిగరెట్లు ధరల పెరుగుదల

తాడేపల్లిగూడెం, నవంబరు 24

తూర్పు గోదావరి జిల్లా, రామచంద్రపురం తాలూకా తాడేపల్లిగూడెంలో సిగరెట్లు ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి.

500 సిగరెట్లపెట్టెకు యివివరకటి ధరలు. ఇప్పటి ధరలు యిలా వున్నాయి.

రు. 8-20 దక్కను పెద్ద పెట్టె, 8-00; రు. 9-00 చార్‌మినార్ 10-07; రు. 9-10 నేషనల్ 10-00; రు. 9-10 ఫాషింగ్‌షో 10-00; రు. 17-50 సి జర్స్ 18-00; రు. 17-50 బర్కిలీ 18-00.

చిల్లరకొట్లు ధరలు 10 సిగరెట్లు కలపెట్టికి 3 పైసలు నుండి 5 పైసలవరకు పెంచి అమ్ముతున్నారు. ఇదివర

రేడియో

మంగళవారం నవంబరు 29
శక 1888 ★ ఆగ్రహాయన 8

విజయవాడ

357.1 మీ. (840 కిలోసై.)

ఉదయం: 6-00 వందేమాతరం - సుప్రభాతం; 6-10 భక్తిరంజని; 6-40 అం. వా: 6-45 సూక్తిముక్తావళి; 6-50 బజారు రేటులు; 6-55 విరామసంగీతం; 7-00 తె. వా: 7-15 ఎ. వి. యస్. కృష్ణారావు; 7-45 సంగీత శిక్షణ - జానియస్సు; 8-00 అం. వా: 8-15 హిం. వా; 8-30 క్లారినెట్; 9-00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12-30 కార్మికులకు; 1-00 వనితా వాణి; 1-30 అం. వా; 1-40 హిం. వా; 1-50 తె. వా; 2-00 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5-30 స్థానిక ప్రకటనలు; 5-35 లలితసంగీతం; 6-00 అం. వా: 6-05 వాద్య బృందం; 6-15 ప్రాం. వా: 6-25 ముఖ్య ప్రకటనలు; 6-30 పంట సీమలు; 7-00 తె. వా: 7-15 దీక్ష; 7-30 హైదరాబాదు; 7-45 చిత్ర తరంగిణి; 8-00 ఉత్తరాలకు జవాబులు; 8-15 "హేతువాదము, మానవాభ్యుదయము, ఆహారములో మార్పులు" - ప్రసంగం; 8-25 విరామ సంగీతం; 8-45 ప్రాదేశిక్ సుగం సంగీత్; 8-55 ఈ రోజు పార్లమెంటు; 9-00 అం.వా: 9-15 వార్తలు; 9-20 విరామసంగీతం; 9-30 ప్రువవరితం-సంగీత నాటిక; 10-30 అం. వా: 10-35 జన గణ మన - ప్రసార సమాప్తి.

హైదరాబాద్ - (ఎ)

405.4 మీ. (740 కిలోసై.)

ఉదయం: 6-00 వందేమాతరం, మంగళధ్వని, కార్యక్రమ వివరణ; 6-10 భక్తిరంజని; 6-40 అం. వా: 6-45 సూక్తిముక్తావళి; 6-50 వాద్యగోష్ఠి; 7-00 తె. వా; 7-15 వి. వలె; 7-45 సుగం సంగీత్; 8-00 అం. వా: 8-15 హిం.వా: 8-30 విజయవాడ వలె; 9-00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12-30 కార్మికులకు; 1-00 వి. రేటలు; 1-30 అం. వా: 1-40 చిత్ర సభ; 1-50 తె.వా; 2-00 వాతావరణసూచన; 2-10 ఉ. వా: 2-20 సుశీలా సంజాయయ్య; 2-30 ప్రసార సమాప్తి;

సాయంత్రం: 5-30 స్థానిక ప్రకటనలు; 5-35 వి. రేటలు; 6-00 అం. వా; 6-05 ప్రాం. వా-ఉర్దూ; (హైదరాబాద్-కడపలు మాత్రమే) 6-15 ప్రాం. వా; 6-25 ముఖ్య ప్రకటనలు 6-30 గ్రామస్థుల రేడియో గోష్ఠి; 7-00 తె. వా; 7-15 వి రేటలు; 7-30 రేడియో వార్తా వాహిని; 7-45 మన సరిహద్దు ప్రాంతాలు - లడక్ ప్రసంగం; 7-55 విరామ సంగీతం; 8-00 మీరు కోరిన పాటలు; 8-15 రేడియో [illegible] వాద్య గోష్ఠి; 8-55 ఈ [illegible] 9-00 అం. వా: 9-15 [illegible] ఉ. వా: 9-30 వి. [illegible] 10-35 హిం. వా; 10-40 [illegible] సూచన - జన గణ మన - ప్రసార సమాప్తి.

హైదరాబాద్ - (బి)

కడప

333.3 మీ. (900 కిలో సై)

సాయంత్రం 5-30 నుండి రా॥ 10-40వరకు.

శనివారములు మాత్రము

(సా॥ 5-30 నుండి రాత్రి 11-10 వరకు)

విశాఖపట్నం

322.6 మీ. (930 కిలో సై.)

సా॥ 5-30 నుండి రా॥ 10-40 వరకు

39.42 మీ. (8355 కిలో సై.)
[హైదరాబాద్ మాత్రమే]

ఉదయం; 6-00 హై. ఎ. వలె; 7-45 ప్రసార సమాప్తి.

62.50 మీ (4800 కిలోసై)

8-00 హై. ఎ వలె; 9-00 ప్రసారసమాప్తి.

42.02 మీ. (7140 కిలో సై)

మధ్యాహ్నము: 12-30 హై. ఎ. వలె; 2-10 గానముధ; 2-20 హై ఎ. వలె; 2-30 ప్రసార సమాప్తి.

62.50 మీ. (4800 కిలో సై.)

సాయంత్రం: 5-30 హై. ఎ. వలె; 7-00 తె.వా: 7-15 హై. ఎ.వలె; 9-15 వార్తలు; 9-20 విరామసంగీతం; 9-30 హై. ఎ. వలె; 10-40 వాతావరణ సూచన - జన గణ మన - ప్రసార సమాప్తి.

మద్రాసు - (బి)

211.3 మీ. (1420 కిలో సై)

ఉదయం: 6-00 వందేమాతరం. మంగళగానం; 6-40 అం.వా: 6-45 సంగీతామృతం 7-00 తె. వా: 7-15 సంగీత మంజరి; 7-30 అఖిల భారత నాటక కార్యక్రమం - తమిళం; 8-00 అం. వా: 8-15 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నము: 11-55 ప్రాంతీయ యెయిదిగాన్; 1-00 ఆంగ్లమున; 1-30 అం. వా: 1-40 హిం. వా: 1-50 తె. వా: 2-00 ప్రసార సమాప్తి.

4-30నుండి6-40వరకు 60.99 మీ.(సైగొయా)

సాయంత్రం: 5-30 అంగ్లం; 6-00 అం. వా; 6-05 ప్రాంతీయ యెయిదిగాన్; 6-20 స్థానిక ప్రకటనలు - కార్యక్రమ వివరణ; 6-45 వాద్య సంగీతం; 7-00 తె. వా: 7-15 యువతలవారికి అటలు. వినులైన విద్యార్థులను సూచుచేయడం - నమూనా పద్యం; 7-30 [illegible]; 8-00 మద్రాసొందాం ఆర్. వి. వేళ్ళపి; 8-30 రేడియో న్యూస్ రీల్; 8-45 వ్య సంగీతం; 8-55 ఈ రోజు పార్లమెంటు; 9-00 అం.వా: 9-15 వార్తలు; 9-20 విరామసంగీతం; 9-30 అంగ్ల పాఠము; 10-00 అం. వా: 10-05 వాతావరణ సూచన - జన గణ మన - సమాప్తి.

నందిగామ తాలూకాలో నిరసన ప్రదర్శనలకు యువజనసంఘం సన్నాహాలు

నందిగామ, నవంబరు 23

నందిగామ తాలూకా యువజన సమాఖ్య కార్యవర్గం అత్యవసర సమావేశము నందిగామలో 23 వ తేదీ రాత్రి తాలూకా యువజన సంఘ అధ్యక్షులు శ్రీ సామినేని రామారావు అధ్యక్షతన జరిగింది.

ముందుగా విశాఖ ఉక్కు కర్మాగారం నిర్మాణం కొరకు ఆంధ్రప్రదేశ్ బంద్ సందర్భంగా ప్రాణాలర్పించినస్మృతిచిహ్నాలను సానుభూతంగా కార్యవర్గం ఒక నిముషం మౌనం పాటించాడు.

విశాఖ ఉక్కుఫ్యాక్టరీ సమస్యపై తాలూకా ప్రజలలో ఎంత ఆగ్రహవేశాలు వున్నాయో ప్రభుత్వానికి వ్యక్తంచేసుడం అవసరమని సమావేశం నిర్ణయించింది.

అందుకుగాను 24వ తేదీనుండి ఒకవారంగా తాలూకాలో 24 చీటీలుపాడు, 25 కమ్మవారి పాలెం, 26 శనగపాడు, 27 కాళ్ళేళ్ళ గ్రామాలలో యువజన సమాఖ్య శాఖ సమావేశాలు ఏర్పాటు చేయాలని మొత్తం తాలూకాలో అఖిలపక్ష కార్యాచరణ సమితి పిలుపునుననుసరించి నిరసన ప్రదర్శనలు ఏర్పాటుచేయాలని నిర్ణయించింది. 30 వ తేదీన గ్రామగ్రామాన యువజన కార్యకర్తలు ప్రతి ఒక్కరినీ నల్లబ్యాడ్జీలు ధరించేలాగున యింటింటా నల్లజెండాలు ఎగురవేయ వలసినదిగా కృషి చేయాలని నిర్ణయించింది.

కృష్ణాజిల్లా యువజన సమాఖ్య కార్యదర్శి కొల్లి నాగేశ్వరరావు తదితరులను జేషధుతుగా వెంటనే విడుదల చేయాలని కోరుతూ, వారిపై మోపిన దాదాపు నిర్బంధ విధానం అసత్యా అరోపణలతోవున్న కేసులు వెంటనే ఎత్తివేసుకోవాలని కోరుతూ సమావేశం తీర్మానించింది.

అత్కూరు యువజన నాయకుని ప్రకటన

అత్కూరు, నవంబరు 24

గన్నవరం తాలూకా అత్కూరు గ్రామ యువజన సంఘ అధ్యక్షులు శ్రీ బొద్దాకేశవ నారాయణ కింది ప్రకటన చేశారు.

యువజన సంఘ నాయకులు శ్రీ కొల్లి నాగేశ్వరరావు, కె. హనుమంతరావు ప్రభృతులను అక్రమంగా జైళ్ళలో నిర్బంధించి తీవ్రమైన సెక్షనుల క్రింద కేసులను బనాయించి వారిని యావజ్జీవితం కారాగారాలలో నిర్బంధింపవలాని చూస్తున్న ప్రభుత్వ దుష్ప్రవర్తనాన్ని ఖండిస్తున్నాను. వారిని వెంటనే బేషరతుగా విడుదల చేయాలని వారిపై మోపిన అక్రమ కేసులను ఎత్తివేయ కోవాలని ప్రభుత్వాన్ని నేను డిమాండ్ చేస్తున్నాను.

[illegible] కార్మిక వేతనాలు: నెల్లూరు జిల్లాసంఘసూచనలు

నెలూరు, నవంబరు 23

నెల్లూరుజిల్లా మోటారు లేబర్ యూనియన్ క్రింది ప్రకటన చేసింది.

"మోటారు కార్మికుల జీతాలు ఒక రాష్ట్రానికి మరొక రాష్ట్రానికి సంబంధం లేకుండా వుంటున్నాయి. ప్రభుత్వ యాజమాన్యాన నడిచే సర్వీసులకు, ప్రయివేటు సర్వీసులకు మధ్య కార్మికుల జీతాల సౌకర్యములో చాలా వ్యత్యాసాలు వుంటున్నాయి. చిన్నచిన్న సర్వీసులలో కార్మికులకు యిచ్చే జీతాలూ, సౌకర్యాలు మరీఅధ్వాన్నంగా వుంటున్నాయి. అని కాక నేడు జీవితావసర వస్తువుల ధరలన్నీ విపరీతంగా పెరిగిపోయి కార్మికుల జీతాలకూ, కుటుంబపోషణ ఖర్చుకూ యే మాత్రమూ పొంతనలేక కార్మికులు కుటుంబాలు చాలా యిక్కట్లు పాలవుతున్నాయి. పైగా ఆరేండ్లనాడు ప్రభుత్వం నిర్ణయించిన కనీసవేతనాలు నేటి ధరల పరిస్థితులకు యే మాత్రం అనుగుణంగాలేవు. ఈ పరిస్థితులన్నీ విచారించి తగిన కనీసవేతనాలు నిర్ణయించుటకు కేంద్ర ప్రభుత్వమే ఒకవేజ్‌బోర్డును నియమించింది. ఆ వేజ్‌బోర్డు తన నివేదికను ఎయారుచేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించనున్నది. యీ లోగానైనా కార్మికులకు యెంతైన తాత్కాలికవృద్ధి యివ్వాలని చూచినవలసినదిగా అన్ని యూనియన్లనూ ఆ వేజ్‌బోర్డు కోరింది.

ఆ ప్రకారం క్రొత్త కనీసవేతనాలు నిర్ణయించబడేవరకు యీ క్రింది విధంగనైనాసరే తాత్కాలిక పెంపకం జరగాలని వేజ్‌బోర్డుకు మన యూనియన్ సూచించినది.

నెలకు 60 నుండి రు70 లోపువారికి నెలకు రు 15 లు. నెలకు రు 70 నుండిరు 95లోపు వారికి నెలకు రు20 లు నెలకు రు. 95 నుండి రు. 150 లోపు వారికి నెలకు రు. 25 లు నెలకు రు. 150 నుండి రు. 250 లోపువారికి నెలకు రు. 30 లు నెలకు రు. 250 పైన గలవారికి నెలకు రు. 40 లు. నెలకు రు.60 కంటె తక్కువగావున్న వాచ్‌మెన్‌లకు, డెలివరీపేజ్ వర్కర్లకు నెలకు రు. 20 లు

కండక్టర్లకు, క్లెకింగ్ యస్ స్టేజ్లకు ప్లాంటు మెయింటెనెన్సుకు కనీస వేతనం మూడు రూపాయలకంటే అధికమైనంగానూ తక్కువ వుండరాదని మనవి చేయడమైనది.

[illegible] కార్మికుల జీతాలు: నెల్లూరు జిల్లాసంఘసూచనలు

నెలూరు, నవంబరు 23

నెల్లూరుజిల్లా మోటారు లేబర్ యూనియన్ క్రింది ప్రకటన చేసింది.

"మోటారు కార్మికుల జీతాలు ఒక రాష్ట్రానికి మరొక రాష్ట్రానికి సంబంధం లేకుండా వుంటున్నాయి. ప్రభుత్వ యాజమాన్యాన నడిచే సర్వీసులకు, ప్రయివేటు సర్వీసులకు మధ్య కార్మికుల జీతాల సౌకర్యములో చాలా వ్యత్యాసాలు వుంటున్నాయి. చిన్నచిన్న సర్వీసులలో కార్మికులకు యిచ్చే జీతాలూ, సౌకర్యాలు మరీఅధ్వాన్నంగా వుంటున్నాయి. అని కాక నేడు జీవితావసర వస్తువుల ధరలన్నీ విపరీతంగా పెరిగిపోయి కార్మికుల జీతాలకూ, కుటుంబపోషణ ఖర్చుకూ యే మాత్రమూ పొంతనలేక కార్మికుల కుటుంబాలు చాలా యిక్కట్లు పాలవుతున్నాయి. పైగా ఆరేండ్లనాడు ప్రభుత్వం నిర్ణయించిన కనీసవేతనాలు నేటి ధరల పరిస్థితులకు యే మాత్రం అనుగుణంగాలేవు. ఈ పరిస్థితులన్నీ విచారించి తగిన కనీసవేతనాలు నిర్ణయించుటకు కేంద్ర ప్రభుత్వమే ఒకవేజ్‌బోర్డును నియమించింది. ఆ వేజ్‌బోర్డు తన నివేదికను ఎయారుచేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించనున్నది. యీ లోగానైనా కార్మికులకు యెంతైన తాత్కాలికవృద్ధి యివ్వాలని చూచినవలసినదిగా అన్ని యూనియన్లనూ ఆ వేజ్‌బోర్డు కోరింది.

ఆ ప్రకారం క్రొత్త కనీసవేతనాలు నిర్ణయించబడేవరకు యీ క్రింది విధంగనైనాసరే తాత్కాలిక పెంపకం జరగాలని వేజ్‌బోర్డుకు మన యూనియన్ సూచించినది.

నెలకు 60 నుండి రు70 లోపువారికి నెలకు రు 15 లు. నెలకు రు 70 నుండిరు 95లోపు వారికి నెలకు రు20 లు నెలకు రు. 95 నుండి రు. 150 లోపు వారికి నెలకు రు. 25 లు నెలకు రు. 150 నుండి రు. 250 లోపువారికి నెలకు రు. 30 లు నెలకు రు. 250 పైన గలవారికి నెలకు రు. 40 లు. నెలకు రు.60 కంటె తక్కువగావున్న వాచ్‌మెన్‌లకు, డెలివరీపేజ్ వర్కర్లకు నెలకు రు. 20 లు

కండక్టర్లకు, క్లెకింగ్ యస్ స్టేజ్లకు ప్లాంటు మెయింటెనెన్సుకు కనీస వేతనం మూడు రూపాయలకంటే అధికమైనంగానూ తక్కువ వుండరాదని మనవి చేయడమైనది.

ఇకపోయిన సమస్య కాబట్టి వర్కర్లకు కేంద్రప్రభుత్వం నిర్ణయించవలసిన కనీస వేతనాలు యెలా వుండాలో మన సూచనలు తయారుచేస్తున్నాయి.

ఒరిస్సా గవర్నర్ డాక్టర్ ఎ. యస్. బోలాను గుండెపోటు తగిలి అరంతరం గత రాత్రి కొలాయం తిరిగి వచ్చారు. తనను జిల్లాలో వుంటూ పరామర్శించినవారందరికీ ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

ప్రభుత్వ శాఖలను ప్రాకిన కాంగ్రెస్ ముఠా తగాదాలు

సిద్దిపేట, నవంబరు 24

సిద్దిపేటలో ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంట్ జూనియర్ ఇంజనీయర్ (ఆపరేషన్) కొందరు కాంట్రాక్టర్ల పద్దతులో రైతులకు విద్యుత్ సరఫరాను కలుగజేస్తున్నాడు. ఇటీవల తన విషయమై సిద్దిపేట సమితి అధ్యక్షులు, మరికొందరు కాంగ్రెసు వారులు ఇతనిపట్ల వాటులు, సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఆపరేషన్, హైదరాబాద్) షికాయతు చేశారు. దానిపై ఎస్. ఇ. నెం. 11 న విచారణ జరిపి కొంతవరకు సాక్ష్యము తీసికొనినారు. సిద్దిపేట జూనియర్ ఇంజనీర్ అధికారవర్గంలో రెండవ తెగకు సంబంధించినవారి మూలంగా తన తప్పులను కప్పిపుచ్చుకోటానికి తీవ్రమైన ప్రయత్నము చేయుచున్నాడు. ఇరువర్గాలు ఒకరిపై ఒకరు ఆరోపణలకు పూనుకున్నట్లు తెలియుచున్నది. ప్రభుత్వం నిష్పాక్షికంగా విచారణ జరిపి నేరస్తులను శిక్షించటంలో జాప్యంచేయరాదని తమను తగు న్యాయం చేయాలనాలని రైతులు కోరుచున్నారు. (ఎ. పి.)

కాకినాడలో ఉద్యోగుల నిరసనవారం

కాకినాడ, నవంబరు 24

కాకినాడ తపాలా ఉద్యోగులు (3 వ తరగతి) తమ కనీస కోర్కెలను మన్నించడానికి ప్రభుత్వం నిరాకరిస్తున్నందుకు నిరసనగా ఈనెల 15 నుండి 19 వరకు నిరసన ప్రదర్శనల వారం జరిపారు. కాకినాడ తపాలా ఉద్యోగులు రోజూ సమావేశమై న్యాయమైన తమ కోరికలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని నినాదాలతో ప్రదర్శనలు జరిపారు. ఈ విషయమై తీర్మానంచేసి తంతి తపాలాబోర్డు అధ్యక్షునికి, కమ్యూనికేషన్ల మంత్రికి పంపించారు.

కాకినాడ ప్రధాన తపాలా కార్యాలయం ఎదుట డిసెంబరు 2 వ తేదీ తమ యూనియన్ కార్యవర్గ సభ్యులందరూ నిరసనదీక్ష జరపాలని తీర్మానించారు.

డిసెంబరు 3 నుండి 8 వరకు నిబంధనల ప్రకారం మాత్రమే పనిచేయాలనే ప్రతిపాదనను ఆమలు జరపడానికి నిర్ణయించారు.

తపాలా ఉద్యోగులందరూ ఈ ఆందోళనకు హృదయపూర్వకంగా [illegible] ఉత్సాహంగా ముందుకు వచ్చారు.

కర్నూలు తపాలా సూపరింటెండెంట్ యూనియన్ వ్యతిరేక చర్యలపై దర్యాప్తు జరిపి ఆయనపై తగుచర్య తీసుకోవాలనే కోర్కెకోసం కార్యవర్గి డిసెంబరు 2వ నిరాహారదీక్ష చేయడానికి నిర్ణయించారు.

డిసెంబరులో నెల్లూరు జిల్లా చెడుగుడు పోటీలు

దామరమడుగులో జరుపుటకు యువజనసంఘ నిర్ణయం

దామరమడుగు, నవంబరు 23

నెల్లూరుజిల్లా దామరమడుగు గ్రామంలో యువజనసంఘ సర్వసభ్య సమావేశం పి. సీతారామిరెడ్డి అధ్యక్షతన జరిగినది. ప్రారంభంలో విశాఖ ఉక్కు ఆకాంక్షనలో పోలీసు తుపాకి కాల్పులను ఇటీ మరణించిన అమర వీరులను జోహార్లర్పించారు.

1966 డిసెంబరు 9, 10, 11 తేదీలలో నెల్లూరుజిల్లా చెడుగుడుపోటీలు ఈగ్రామంలో జరుపుటను నిర్ణయించారు. 5 గురితో యీ పోటీల నిర్వహణ ఏర్పాట్లు చూచుటకు కమిటీని ఏర్పరచడమైనది.

డిశంబరు 4 తేదీలోగా టీము 13 రుసుములు పంపవలసినదిగా జిల్లాలోని చెడుగుడు టీములను కోరబడినవి.

విశాఖలో ఉక్కు ఫ్యాక్టరీ అవశ్యకతను గురించి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవసర్యపైనిని గురించి, ఈ ఉద్యమంలో పాల్గొన్న విద్యార్థుల ప్రముఖ పాత్ర గురించి పోలీసు దుర్మార్గ చర్యలను గురించి జిల్లా యువజనసంఘ కార్యదర్శి కె. చంద్రమోహన్ వివరించారు.

శ్రీ కె. వెంకయ్య అధ్యక్షులుగా, శ్రీ జి. రమణయ్య కార్యదర్శిగా 9 మందితో గ్రామ కమిటీ ఎన్నుకోబడింది.

విశాఖపట్టణంలో ఉక్కుఫ్యాక్టరీ నిర్మాణం జరగాలనీ. ఉక్కు ఫ్యాక్టరీ ఉద్యమ సందర్భంగా అరెస్టు కాబడివున్న యువజన విద్యార్థి నాయకులు శ్రీ కొల్లి నాగేశ్వరరావు, తదితరులను వెంటనే విడుదల చేయాలని తీర్మానాలు చేయ బడ్డాయి.

మంగళగిరి సమితి ఉపాధ్యాయ సమావేశం

మంగళగిరి, నవంబరు 22

గుంటూరు జిల్లా మంగళగిరి పంచాయతీ సమితి ప్రాథమిక పుపాధ్యాయ సంఘ కార్యవర్గ సమావేశము మంగళగిరిలో మొన్న శ్రీ వి. కృష్ణమూర్తి అధ్యక్షతను జరిగింది. కార్యదర్శి శ్రీ పి. కోదేశ్వరరావు మహాసభల అనంతరము జరిగిన కార్యక్రమమును వివరించారు. సమావేశములో సంఘము తరపున, మానేజిమెంటువారికి స్టేటెంటుపై సమర్పించిన మెమోరాండమపై చర్చలు జరిపి, తదనంతర కార్యక్రమమును నిర్ణయించారు. కొఠారి కమిషన్ రిపోర్టుపైనూ, తదితర విద్యావిషయక సమస్యలపైనూ, మానేజిమెంటుకు సమర్పించవలసిన అనేక విషయాలపైనూ చర్చించి నిర్ణయాలు తీసుకొనదమైనది. కమిషను సూచనలపై జరుగునమునాలకు యీ సమావేశంవారి సూచనలను రాష్ట్రసంఘానికు సంపుటకు నిర్ణయించారు. కార్యవర్గములో మహిళా అభ్యర్థినిగా శ్రీమతి ఎం. [illegible] ఎన్నుకొనబడ్డారు. ఈ తీర్మానాలను సభ్యత్వ దామాషా ననుసరించి తాడేపల్లి నెంటయనుండి శ్రీ మంగరాజును కార్యవర్గసభ్యుడుగా ఎన్నుకొన్నారు.

విశాఖ ఉక్కుఫ్యాక్టరీ నిర్మాణోద్యమంలో అమరులర్పించిన అమరవీరులకు యీ కార్యవర్గము తమ జోహారులర్పించింది.

విజయనగరం ప్రజలపై శ్రీ భాట్టం అభాండాలు

కమ్యూనిస్టు నాయకుని ఖండన

విజయనగరం నవంబరు 24

విజయనగరంలో ఉక్కు ఉద్యమం అందోళన సందర్భంగా జరిగిన విషయాలను, ప్రజలపై, జరిగిన సభ్యులు శ్రీ భాట్టం శ్రీ రామమూర్తి జరిగిన సభలో, రావించిన ఆరోపణలను ఖండిస్తూ తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సభ్యుడు శ్రీ మొకర అప్పారావు ఒక ప్రకటన చేశారు,

అందులో ఇలా పుంది:

ఆంధ్రదేశంలో అన్ని పట్టణాలవలె విజయనగరంలో కూడా ఉక్కు ఫ్యాక్టరీ అందోళన ప్రారంభం కావడం రైళ్ళు, బస్సులు, ఆగిపోవడం, నగరం అంతా హర్తాళ్ జరగడం సంభవించాయి. పోలీసు కాల్పులకు రెండు నిండు ప్రాణాలు శ్రీ వోర్ర అప్పారావు, శ్రీ ఉల్లి అప్పలరాజు అనే నిరుపేద యువకులు బలిఅయ్యారుకొంత మందికి గాయాలు తగిలినవి. గత కాల్పుల మోతలపై భాగంలో కాల్పినాడు.

ఇంత జరిగినా మా నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ భాట్టం శ్రీరామమూర్తి అసెంబ్లీలో విజయనగరం కాల్పులకు బాధ్యులు ప్రజలేనని ఆరోపిస్తున్న ఉపన్యాసాల్ని 18-11-66 తేదీ 'ఆంధ్రజ్యోతి' పత్రికలో దదివిన ప్రతివారూ ఆశ్చర్య చకితులు అయినారు

విజయనగరంలో 27-10-66 నుండి రైళ్ళు, తరువాత బస్సులు ఆగిపోయినవి. 31-10-66 నుండి నగరం అంతటా బ్రహ్మాండమైన హర్తాళ్ జరిగింది.

1-11-66 నుండి పోలీసులు, అధికారులు రాకపోకలను నిలుపు చేస్తూ నగరం నాలుగు మూలలా పోలీసు కావలా పెట్టినారు. అరోజు రాత్రి రాజావారి కోటవద్ద శ్రీ మోహన్‌బాబు అనే విద్యార్థి నిరాహారదీక్ష కొనసాగిస్తున్న విధిరంవద్ద జనసమూహం గుమిగూడి వున్నారని ఆక్షేపనేవున్నట్టే బ్యాయం పేజీపీసును దోపిడీ చేస్తున్నారనీ, పోలీసు సూపరింటెండెంటు సబ్‌కలెక్టరు పోలీసు సిబ్బంది పెళ్ళి లాఠీచార్జీచేసి అనేకమందిని గాయపర్చినారు. సుమారు 40 మందిని లారీ ఎక్కించి స్టేషన్‌కు తీసుకుపోయినారు. వీరికోసం టుమెయిల్ పత్రిక విలేకరి, సెకండ్‌క్లాసు బెంచికోసం సభ్యులు అయిన శ్రీ డి. పి. కొప్పనికూడా అరెస్టు చేసినారు.

వారందరినీ విడిచిపెట్టవలసినదిగా 2-11-66 న ఉదయం అనేక వందలమంది ప్రజలు పోలీసు అధికారులను కోరారు, తత్ఫలితంగా హెచ్చరికలు కూడా లేకుండా బాష్పవాయువు ప్రయోగించితక్షణం ప్రజలపైనకాల్పులు జరిపినారని, కాల్పులు జరిగిన సమయంలో మహారాజా కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ వసంతరావు ఎంకటరావు, రాజావారి దివాన్ శ్రీరామమూర్తి, అసిస్టెంట్ దివాన్ శ్రీ [illegible] ప్రజలు అంటున్నారు.

కాని, శ్రీ భాట్టంశ్రీరామమూర్తిఅసెంబ్లీలో మాట్లాడుతూ పోలీసులపై ప్రజలే రాళ్ళువిసిరి కాల్పులు కొట్టి గాయపర్చినారని పోలీసుల ఉస్సులేదని, కాల్పులు సమంజసమైనవని విజయనగరం ప్రజలను నిందించారు, చిట్టివలస నుండి కార్మికులు వచ్చి దుండగాలు చేసినట్లుకూడా ఆయనఅన్నారు.

31-10-66 నుండి నగరంలోనికి లారీలు రాకుండా అన్ని ప్రాంతాలలోను పోలీసుల కావలాపెట్టి అటకాయించిన తరువాతనే యీ ఘటనలు జరిగినవి అనే విషయాన్ని తెలుసుకోవడం అవసరం.

అసలు యీ ఆందోళన సందర్భంలోగాని, ఆ తరువాతగాని ఆయన విజయనగరంలో వున్నారా? ఆ శాంతిని అయినా చూచారా? ఒక సంతాప సభ అయినా జరపడానికికూడా సాహసించలేని ఆయన ఒక ఆశయ సాధనకోసం ప్రాణాలు కోల్పోయిన అమరవీరులను తుపాకీచెల్లుతున్న ప్రజలను ఇలా నిందించడం సబబా?

చిట్టివలస కార్మికులే విజయనగరంలో దుండగాలు చేశారనే నింద కేవలం రాజకీయ ద్వేషంతో చేసిన ఆరోపణ మాత్రమే.

ఈ కేసులలోగాని మరి యే విధమైన ఘటనలలోగాని ఒక్క కమ్యూనిస్టుపార్టీ సభ్యుడు అయినా వున్నారేమో చూపించగలరా? అని శ్రీ భాట్టంవారిని సవాల్ చేస్తున్నాను.

కమ్యూనిస్టుల బూచిని చూపించి తాను వచ్చే ఎన్నికలలో కోలుపోయిన అసెంబ్లీ సీటును పొందాలని తాపత్రయ పడుతూ అధికారపార్టీ, వారి ముఖ్య మంత్రిగారి ప్రోద్బలతో సంపాదించాలన్న ఆశతో యీలాంటి ప్రవర్తనగాలు చేయడం, విజయనగరం ప్రజలను అవమానపర్చడం తప్పనేటకాదు. ఆయనకు చూటే ఒకటి అతుకుతున్నాను.

ప్రజాప్రతినిధిగా విజయనగరంలో జరిగిన కాల్పులపైన న్యాయవిచారణ జరిపించండి కాల్పులకు కారకులెవరో తెలుస్తుంది. లేనియెడల అసెంబ్లీ సభ్యత్వానికి రాజీనామా చేయండి?

రాజీనామాలంటే ఎన్నికల ఎత్తుగడలని కొద్దిరోజులలోనే ఎన్నికలు జరుగుతున్నాయి అనగానూ అవసరం ఎన్నికలు ఎలాగూ తప్పించవన్నాయనుకోండి."

లేఖలు

ఆదిమజాతి సంక్షేమ సంస్థలపై ఆశంక

మహాశయా,

1959-1960 లో సూడన్ వంటవర్క్ ప్రదాశాక క్రింద ఏజన్సీ ఏరియాలో వున్న వారి సంక్షేమ నిమిత్తం, 90 వేల రూపాయలు ప్రభుత్వం కేటాయించినట్లుగా తెలుస్తున్నది. వస్త్రపుంజ సంస్థకైన కోపూరు అని ఆంధ్ర శ్రామిక ధర్మరాజ్యసభనును, నెల్లూరు ఆదిమజాతి సేవాసంఘానికి, శ్రీకాకుళం గిరిజన సర్వీసుకు రు. 36 వేలు ఖర్చు పెట్టినట్లుగాను, మిగతా మిగులు యీ సంస్థలకు అర్థిక సహాయము చేసినట్లుగా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఏకనమిక్సు, స్టాటిస్టిక్సు బ్యూరో వారిచే విడుదల చేయబడ్డ గ్రంథములవల్ల తెలుస్తున్నది. పై సంస్థలు నిర్వహించిన కార్యక్రమాలూ, ఖర్చుపెట్టిన ధన వివరాలు పట్ల ప్రజలకు అనేక అపోహలున్నందువల్ల ప్రభుత్వం విచారించి వెంటనే తెలియచేయవలసిందిగా కోరుతున్నాను.

ఇట్లు
నంబూరు సుబ్బారావు
రాష్ట్ర ఎస్. ఎస్. పి కార్యవర్గ సభ్యుడు,
గుంటూరు.

ఓబుళం ప్రాంతంలో వరదల నష్టాలు

మహాశయా,

కడపజిల్లా శెట్టపటం తాలూకా ఓబుళం ప్రాంతంలో యిటీవల అతివృష్టి వలన కలిగిన ఎడుగనంతటి వరద సంభవించినది. ఈ వరదలవలన రేగులకుంట, ఓబుళం, తుమ్మలవంక ఆనకట్టలు దెబ్బతినుటేకాక 10 వంతెనలు కూడా ఇరిగి పోయినవి. ఇంతేగాక రేగులకుంట బాయింపు కూలిపోయి పీడకుటుంబాలు నిరాశ్రయులయి వున్నారు. ప్రాంతంలో గత రెండు సంవత్సరాలు నుండి అనావృష్టి వలన బాధపడుచు వారికి గొర్రెపట్టుపై రోకలిపడినట్లు వరదల వలన అపార నష్టం కలిగినది. ఈ పరిస్థితినిజిల్లాకలెక్టరు తదితరఅధికారులు అవధరించుటకు ఎరిపించి వున్నారు. కడప జిల్లాకలెక్టరు వరద వలన నష్టపడినవారికి తాత్కాలిక సహాయం చేయా శాశ్వతంగా ఇట్టి వరద నివారణ పథకమును అమలు పరచాలని ప్రభుత్వాన్ని కోరుచున్నాను.

నాగిరెడ్డి సుబ్బారెడ్డి,
శాసనసభ్యుడు, పద్మేలు

కమ్యూనిస్టుపార్టీపై అపనిందకు ఫోర్జరీపిటీషను

మహాశయా,

కొల్లూరు గ్రామములో కమ్యూనిస్టు (మార్క్సిస్టుపార్టీ) నాయకుడు శ్రీ తుమ్మల వెంకటరుబ్బయ్యగారిపై అనేకఆరోపణలతో కమ్యూనిస్టుపార్టీ శత్రువులు ఎవరో ఒక పిటీషను తయారుచేసి దానిమీద నాచేత సంతకము తీసుకొని పోలీసు అధికారులకు పంపినట్లు తెలిసింది. ఆ పిటీషనుతో నాకు సంబంధములేదు. ఆ సంతకము నాదికాదు. ఆ విషయము నిరూపణ చేయుటకు సిద్ధముగా వున్నాను. దురదృష్టవశాత్తు కమ్యూనిస్టుపార్టీలో వచ్చిన చీలికను స్వప్రయోజనమునకునినియోగించి దలచిన ఈ దుర్మార్గ చర్యకు కారకులైనవారిని కనిపెట్టి తగిన విధముగా హెచ్చరించుటకుగాను సహృదయులైన గ్రామ ప్రజలకు పార్టీ శ్రేయోభిలాషులకు, చీలిపోయిన మిత్రులకు విజ్ఞప్తిచేయుచున్నాను.

గుమ్మడి వీరరాఘవయ్య,
కొల్లూరు గ్రామ కమ్యూనిస్టుపార్టీ,
కార్యవర్గ సభ్యుడు.

"మాపై దౌర్జన్యంమాని ఐక్య కార్యాచరణకు పూనుకోండి"

మార్క్సిస్టు కమ్యూనిస్టులకు నల్లగొండజిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శివర్గం విజ్ఞప్తి

నలగొండ, నవంబరు 22

నలగొండజిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శివర్గం క్రింది ప్రకటన చేస్తున్నది.

నల్లగొండ జిల్లాలో ముఖ్యంగా సూర్యాపేట, హుజూరునగర్ తాలూకాలలో మార్క్సిస్టు కమ్యూనిస్టులు దౌర్జన్య చర్యలు దిన దినం కొత్తరూపం దరిస్తూ పరాకాష్ఠ దశ నందుకుంటున్నవి. వారి దౌష్ట్యచర్యలు గ్రామాలలోని ప్రజా ఉద్యమాలకు తీవ్రమైన నష్టమును కలిగించి ఉద్యమిక కమ్యూనిస్టు ఉద్యమ వ్యతిరేక శక్తులకు బలాన్ని చేకూర్చేందుకు తోడ్పడు తున్నవి.

సూర్యాపేట తాలూకా కమ్యూనిస్టుసమితి కార్యదర్శి, జిల్లా సమితి కార్యవర్గ సభ్యుడు కామ్రేడ్ జి. పిచ్చిరెడ్డిగారిపై మార్క్సిస్టు కమ్యూనిస్టులు జరిపిన హత్యాప్

భారత దేశాన్ని ఇబ్బందులు పాలు చేస్తున్న అమెరికా

హఠాత్తుగా ఆహారాన్ని నిలుపుదల చేయడంపై ప్రధాని విమర్శ

